THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1.

ఆంధ్రపత్రిక

320622

బెంగాలు నాటు తిత
మన్నికకు
శుంగాల
వాడుడు
డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు ఎలక్ట్రిక్ కం. విజయవాడ

Regd. No. M. 1118 సంపుటం 38. సంచిక 223 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 16-11-1951 వెల 1 అణా, హోల్సేల్ 0-1-2.

ఆంధ్రజిల్లాలలో మురుగునీటిపారుదలఏర్పాట్లకై ప్రభుత్వాలోచన

'ఆయుధ నిర్మాణ వ్యయాన్ని తగ్గించి వెనుకబడినదేశాలకు సహాయపడాలి'

ఆచార్య భావేతో నెహ్రూ ప్రభృతులగోష్ఠి

న్యూఢిల్లీ, నవంబరు 14: ప్రధాని పండితజవహర్‌లాల్ నెహ్రూ గారున్నూ, ఇతర స్థానింగకమిటీ సభ్యులున్నూ నేడు ఆచార్య వినోబాభావేగారిని రాజఘాట్ వద్ద వారి 'పర్ణకుటి' లో కలిసి గడిచిన మొదటి 5 సంవత్సరాల అభివృద్ధిపథకం విషయమై చర్చించారు. ఆహారశాఖమంత్రి శ్రీ కె. ఎం. మున్షీ గారు ఆచార్యునికలిసికొని ఆహారసమస్యను చర్చించారు.

నేడు పండితజవహర్ 62 జన్మదినోత్సవమువలన ఆచార్య భావే పండితునికి పుష్పమాలవేసి, వారిని అభినందించి, భగవంతుడువారికి దీర్ఘాయు రారోగ్యాలు ప్రసాదించుగాక అని కోరారు.

సమితిలో బి. ఎన్. రావు సూచన

'నాల్గు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం పారిస్‌లో జరగాలి'

పారిస్, నవంబరు 14 "నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులూ పారిస్‌లో సమావేశమై యుద్ధం రానివ్వమని ఒక సంయుక్త ప్రకటనచేయాలి. కిందటి సమావేశంలో ప్రతిపాదించినట్లుగా, ఆయుధ విసర్జన కార్యక్రమంతో వెనుకబడిన దేశాలకు సహాయంచేసే కార్యక్రమాన్ని మళ్ళీ జతచేయటానికి మా ప్రతినిధివర్గం సిద్ధంగా ఉన్నది." అని భారతప్రతినిధి బెనెగల్ నరసింగరావ్ నేడిక్కడ సమితి సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు.

ఆయుధాల తగ్గింపువల్ల మిగిలే ధనంలో కొంతభాగాన్ని వెనకబడ్డ దేశాల సహాయానికై వినియోగించాలని ఇండియా ప్రతిపాదన నూచించినది.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, 'బ్రిటిష్ కామన్‌వెల్త్‌లోని సౌభ్రాతృత్వం, భాగస్వామ్య సూత్రాలను దక్షిణాఫ్రికా స్వీకరిస్తే అసలు సమస్య ఎప్పుడో పరిష్కారమయేది. అని అన్నారు.

"ప్రస్తుత సమస్యలకు యుద్ధంవల్ల పరిష్కారం లేదన్ని విషయాన్ని గ్రహించినవెంటనే, దానితో సంబంధం గలవాళ్లు శాంతియుత పరిష్కారకౌశలాలవైపుకే దృష్టి మళ్లించవలసి ఉంటుంది. అగ్రరాజ్యాల మొదటి సంప్రదింపులు రహస్యంగానే జరిగి, సమాధానాలు కుదిరితే వాటిని సమితికి ప్రతిపాదించటం ఉచితంగా ఉంటుంది.

అయితే ఆయుధాల తగ్గింపుకై ఏ సంప్రదింపులు జరిగినా, ప్రపంచంలో అత్యంత బలిష్ఠ సైన్యాలను కలిగిఉన్న దేశాల్లో ఒకటయిన చైనాను సంప్రదించటం అవసరం. చైనా లేకుండా ఆయుధాల తగ్గింపుకు జరిగే సంప్రదింపులు వాస్తవ పరిస్థితికి విరుద్ధంగానే ఉండగలవు. నవచైనాను గుర్తించకుండా, సమితి జరిపే చర్చలుకూడా అంతే. చైనా సభ్యత్వసమస్యను సమితి వాయిదా వేసినందుకు ఇండియా చాలా విచారిస్తున్నది.

అగ్రరాజ్యాలు తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకో గలమని సంకల్పించుకోవాలి. ఆయుధాల తగ్గింపుకై అగ్రరాజ్యాలు ఏ మయినా ఏర్పాటుచేస్తే, చిన్న రాజ్యాలు దానిని తప్పకుండా సమర్థించగలవు." అని ఆయన వివరించారు.

సమితి చర్చ

పారిస్, నవంబరు 14: ప్రపంచ యుద్ధం సంభవించకుండా నిరోధించడానికి జరిపే చర్చలన్నిటిని కొలంబియా బలపరుస్తుందని కొలంబియా ప్రతినిధి డాక్టర్ గొంజాలో రెస్ట్రేపో జరమిల్లో నేడు సమితి జనరల్ అసెంబ్లీ

2-వ పేజీ చూడుడు

భావే భూదాన యజ్ఞం: రాజధాని పౌరుల ఔదార్యం

న్యూఢిల్లీ, నవంబరు 14: ఢిల్లీ వచ్చిననాటినుండి ఇంతవరకు భూదాన యజ్ఞానికిగాను ఆచార్య భావేకు మొత్తం 1,000 ఎకరాలు లభించింది. దీనిలో కాన్పూరు పారిశ్రామికుడు రాంరతన్‌గుప్తా 251 ఎకరాలు యిచ్చారని, పంజాబులోని పూరియా ఎస్టేటు జమీందారు 100 ఎకరాలు యిచ్చారనీ రాజధానిలో జరిగిన ప్రార్థనసభలో ఆచార్యుని కార్యదర్శి ప్రకటించారు.

నేపాల్ నూతన మంత్రివర్గం

మహారాజాకుప్రధానికోయిరాలా జాబితా సమర్పణ

ఖాట్మాండూ, నవంబరు 14: మంత్రివర్గమును యేర్పరచాల్సిందని రాజా త్రిభువన ఏరివిక్రంపా నేటి మధ్యాహ్నము కావించిన ఆహ్వానాన్ని అనుసరించి నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిరాలా తన ప్రభుత్వములోని మంత్రుల పేర్లను రాజుగారికి సమర్పించారు. మైత్రి కాప్రసాద్ కోయిరాలా నాయకత్వాన యేర్పడే నూతన మంత్రివర్గము రేపు ప్రమాణస్వీకారంలో అధికారంలోకి వస్తుంది.

మంత్రులను తానే ఎంచుకొని వారి పేర్లను రాజుగారికి సమర్పించే అధికారాన్ని నేపాల్ కాంగ్రెస్ కార్యవర్గంవారు శ్రీ ఎమ్. పి. కోయిరాలాగారికి యిచ్చివుండిరి. నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుని కోర్కెపై కార్యవర్గసభ్యులు విడివిడిగా తమ జాబితాలను అధ్యక్షునికి సమర్పించారు.

నేపాల్ హోంశాఖామంత్రిన్ని మంత్రివర్గంలో కాంగ్రెసు వర్గనాయకునిగా అయిన శ్రీవి. పి. కోయిరాలా నూతన మంత్రివర్గంలో చేరడంలేదు. ప్రస్తుత పరిస్థితులలో మంత్రివర్గంలో చేరడంకంటె, బలపడుండి కాంగ్రెసు కార్యక్రమాన్ని చురుకుగా సాగించడం ఎక్కువముఖ్యమని నాఅభిప్రాయము అని, ఆయన అన్నారు. మంత్రిపదవినుండి తన్ను పాత్యమై నంతి త్వరగా విముక్తం చెయ్యాల్సిందని నేపాలీ కాంగ్రెసు మంత్రుల రాజీనామా అనంతరం శ్రీ బి. పి. కోయిరాలా రాజుగారిని కోరినారని తెలుస్తున్నది.

నేపాలీ కాంగ్రెసు కార్యవర్గము గతరాత్రి సమావేశమై నేపాలు ప్రస్తుత పరిస్థితులను, నూతన మంత్రివర్గ నిర్మాణమునకు సంబంధించిన విషయాలను చర్చించారు.

అత్యంత విషమపరిస్థితి

ఇది యిట్లావుండగా, నేపాలు సంప్రదాయ రాజకీయ పరిస్థితి అతి విషమంగా వున్నదనీ, దేశములోని వివిధ రాజకీయ వర్గాలతో కూడిన నిజమైన జాతీయ మిశ్రమ మంత్రి వర్గము నే ర్పరచడమొక్కటే పరిష్కారమార్గమనీ నేపాలీ జాతీయ కాంగ్రెసు కార్యదర్శి ఋషికేశపా, నవంబరు 12 న విడుదల అయిన రాజకీయ ఖైదీలలో ఒక్కడు నేడు చెప్పాడు. ప్రస్తుత సమయములో ఉత్తమ రాజనీతిని ప్రదర్శిస్తే నేపాలుకు క్షేమలాభాలు చేకూరడం మాత్రమేగాక భారతదేశంతో ఇక ముందుకూడా మిత్రబంధాలు యేర్పడతాయని ఆయన అన్నాడు.

విద్యార్థులు, ఐక్య రాజకీయ రంగంవారు గతిపాయంత్రం సమావేశమైతిరుగుబాటు నాయకుడైన కె. ఐ. సింగును విడుదల చేయాలని కోరారు.

నూతన మంత్రివర్గంలో ఈ క్రింది వారు ఉన్నట్లు తెలుస్తున్నది:

ఎం. పి. కోయిరాలా, సుబర్న షంషేర్, సూర్యప్రసాద్ ఉపాధ్యే, భద్రకాళి మిశ్రా, గణేశ్ మాన్సింగ్, జనరల్ కేవర్ షంషేర్, మేజర్ జనరల్ పద్మాషంషేర్, నారదముని రాయ్, మహేంద్ర విక్రమషా, ఖడ్గ మాన్‌సింగ్, భగవతి ప్రసాద్ సింగ్.

మిగతా స్థానాల్లో మరికొన్నిటికి ఆంధ్రా కాంగ్రెస్ అభ్యర్థులు

వి. వి. గిరిగారికి పాతపట్నం నియోజకవర్గం

మదరాసు, నవంబరు 15: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘాధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు లోగడ నిర్ణయం కావింపకుండా మిగిలిన మరికొన్ని అసెంబ్లీ, ప్రజాప్రతినిధి సభ నియోజక వర్గాలకు అభ్యర్థులను ఎంచి కేంద్ర ఎన్నికల సంఘానికి శిఫార్సు చేశారు.

ఇంకనూ నెల్లూరు, విశాఖపట్నం (జనరల్) పార్లమెంటు నియోజకవర్గాలకు, అసెంబ్లీలో నెల్లూరుజిల్లా కోవూరు, చిత్తూరుజిల్లా పుంగనూరు, పలమనేరు నియోజక వర్గాలకు అభ్యర్థులను నిర్ణయించవలసి వుందనీ వాని నిర్ణయంకూడా రేపో మాపో చేసి ప్రకటించెదమని శ్రీ సంజీవ రెడ్డిగారు తెలియజేశారు.

నిర్ణయించిన వారిపేర్లు:-

ప్రజా ప్రతినిధి సభ:- పాతపట్నం నియోజకవర్గం: శ్రీ వి. వి. గిరి.

రాష్ట్ర అసెంబ్లీ:

పరవస్తు పేట: హెచ్. ఎస్. దొర. అవకాపల్లి: జి. అచ్చయ్యనాయుడు. భీమవరం: నిమ్మన సంగం నాయుడు. ఆలంపురం: టి. సత్యనారాయణమూర్తి. జగ్గయ్యపేట: బండి తిరుపతియ్య. ఒంగోలు: (హరిజన్) జియ్యర్ దాస్. రావూరు: దండమూడి దశరథ రామయ్య. ఆత్మకూరు: గంగవరం తిరుపతి నాయుడు. కమలాపురం: ఆర్. కె. రామలింగారెడ్డి (అడ్వొకేటు.) మదనపల్లి: గోపాల కృష్ణయ్య గుప్త.

మైలాపూర్ నియోజక స్థానమునుంచి కె. కన్నప్పన్ (స్వతంత్రి) గారు నామినేషన్ నేటి ఉదయం దాఖలు చేశారు.

కైరో ప్రదర్శనలు

దాదాపు 5 లక్షల ప్రజా సమూహానికి నహాస్ అధ్వర్యం

కైరో, నవంబరు 14: ఈజిప్టు ప్రధాన మంత్రి నహాస్‌పాషా నాయకత్వం క్రింద దాదాపు 5 లక్షలమంది ప్రజలు ఈరోజున కైరోలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపి, ఈజిప్టునుండి బ్రిటిషువారిని పారద్రోలడానికి తీసుకున్న దృఢనిశ్చయాన్ని ప్రదర్శించారు.

కెయిరో నగరవీధులలో మూడు మైళ్లదూరం సాగిన ఊరేగింపును ప్రధాని నహాస్‌పాషా నడిపించారు. ప్రధానమయిన వీధులలోను, కూడలి స్థలాలలోను పోలీసు దళాలు, రిజర్వ్ పోలీసు దళాలు సన్నద్ధంగా ఉన్నవి.

బ్రిటన్ సంరక్షకత్వంనుండి విముక్తి చెందడానికి 1918 లో ప్రారంభమైన ఉద్యమ వార్షికోత్సవ సందర్భంలో నగరంలోని రుకాణాలు, బ్యాంకులు మూసివేయబడినవి. నైల్ నదీ తీరంవైపున్న ఖెదీవ్ ఇస్మాయిల్ స్క్వేర్ నుండి ఫరూక్ రాజు భవనం వరకు సాగిన ఊరేగింపులో మంత్రులు, పార్లమెంటు సభ్యులు, న్యాయశాఖాధికారులు, న్యాయవాదులు, ఇతర ప్రముఖులు, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు. దాదాపు 50,000మంది విద్యార్థులు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నట్లు అంచనా వేయబడినది. అల్ అజార్ విశ్వవిద్యాలయ రెక్టార్ షేక్ ఇబ్రహీమ్‌హమ్‌మూద్ ఈ లేఖలకు షేక్‌లకు అగ్రేసరుడై నడిచాడు.

ఈజిప్షియన్ వివిధ సంఘాలకు, తదితర సంస్థలకు ఈజిప్టుప్రభుత్వం మరి కొలది రోజులలో నాయకత్వం వహించనున్నదని దేశాంగ శాఖామంత్రి నేటిరాత్రి ప్రకటించారు.

మార్కోని టెలిగ్రాఫ్ సంస్థ పనివారు నేటిఉదయం సమ్మె విరమించి, తిరిగి పనిలో ప్రవేశించడంతో కెయిరోకు, ప్రపంచంలోని తదితర ప్రాంతాలకు మధ్య తంతి సంబంధాలు పునరుద్ధరింపబడినవి. తమ నాయకుడు ఇబ్రహీమ్ ముస్తఫా అలీనిబర్తరఫ్ చేసిన కారణంపై వారు ఆకస్మికంగా సమ్మె ప్రారంభించారు. కాని, ముస్తఫాను నేటిఉదయం తిరిగి అతని పదవిలో నియమించడం జరిగినది.

ఈజిప్షియనుల వధ

ఇస్మాయిలియా, నవంబరు 14: బ్రిటిష్ సైనికులు ఈ రోజున తుపాకులు కాల్చి ఒక ఈజిప్షియన్‌ను హతమార్చారు. మరొక ఈజిప్షియనుకు గాయాలు తగిలినవి. ఈ సంఘటన సూయజ్ వద్ద జరిగినది. సూయజ్ కాలువ ప్రాంతంలో అంతిటా నేడు మరికొన్ని సంఘటనలు కూడా జరిగినట్లు వార్తలు వచ్చినవి.

సుయిజ్ రేవువద్ద అరెస్టులు

పోర్టుసయీద్, నవంబరు 14: కల్లోలం రేకెత్తిస్తున్నారనే అనుమానంపై బ్రిటిష్ నావికా సైనికులు ఈరోజున పోర్టుసయీద్‌లో ఏడుగురు ఈజిప్షియనులను అరెస్టు చేశారు. నిన్న ఉదయం మరి అయిదుగురు కూడా అరెస్టు చేయబడ్డారు.

లెబనాన్ తోడ్పాటు

బెయిరూట్, నవంబరు 13: ఈజిప్టు కొనసాగిస్తున్న పోరాటాన్ని బలపరుస్తూ లెబనాన్ పార్లమెంటు ఈ రోజున ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసినది. ఆ తీర్మానాన్ని ప్రభుత్వం కూడా బలపరుస్తున్నదని ప్రధాన మంత్రి అబ్దుల్లా ఎల్ యఫీ ప్రకటించాడు.

ఈజిప్షియన్ ననివారీ ఆరోపణ

ఎడింబర్గ్, నవంబరు 14: బ్రిటిషు సైనికులు మరతుపాకులతో బెదరిస్తూ తిమచేపని చెయుస్తున్నారని సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిషు వారి క్రింద పని చేస్తూన్న ఈజిప్షియనులు ఆరోపించారు. వారు అతి రహస్యంగా కెయిరోలోని ఈజిప్టు ప్రభుత్వ దేశాంగశాఖకు పంపిన లేఖ ప్రతి ఒకటి ఇక్కడి ఈజిప్షియన్ విద్యార్థుల సమావేశంలో చదివి వినిపించబడినది.

సైనికుల రవాణా

నికోసియా (సైప్రస్) నవంబర్ 15: బ్రిటిషు విమానవాహక నౌక "ట్రయంఫ్" 15,000 మంది బ్రిటిషు సైనికులతో నిన్న ఫరుగూటా రేవు నుండి సూయజ్ కాలువ ప్రాంతానికి బయలుదేరినది. ఆనౌకలో 96 మిలిటరీ బండ్లుకూడా ఆనౌకలో వున్నవి.

లాహోరులో అణు పరిశోధన

కరాచీ, నవంబరు 14: లాహోరులో అణు పరిశోధనాలయాన్ని త్వరలో స్థాపిస్తారని నేను ఇక్కడ తెలిసింది. ఈ పరిశోధనాలయానికి కావలసిన యంత్ర సామగ్రికి హాలెండులోని ఒక కంపెనీకి ఆర్డరిచ్చారు. ఈ యంత్ర పరికరాలను తీసికొని రావడానికి లాహోరు విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర పండితుడు డా॥ రాషిక్ అహమ్మద్ చౌదరి హాలెండుకు బయలుదేరి వెళ్లనున్నాడు. ఆసియా ఖండంలో ఇంతకంటె అణు పరిశోధనాలయంలేదు. ఇదే మొదటిది.

ప్రైవేట్ ఏజన్సీలు పూనుకోవలెనని ఆరోగ్యమంత్రి ప్రకటన

ఇప్పటివరకు సౌకర్యాలు లేకపోవడానికి కారణాల వివరణ

మద్రాసు, నవంబరు 15: "మద్రాసుకు ఉత్తరాన నీటి సరఫరా మురుగు నీటి కాల్వల ప్రణాళికల పరిశోధనగాని నిర్వహణగాని మందకొడిగా నడవటానికి కారణంఅక్కడ చెప్పదగిన సంపన్నమైన పెద్దపెద్ద పట్నాలు లేకపోవడమే. ఉన్న పట్నాలు బీదవైనందున నీటి వ్యయాన్ని భరించలేక, ప్రణాళికలు రచించలేక రచించినవి నిర్వహించబడలేక ఉన్నవి. దక్షిణాదిన పెద్దపెద్ద పట్నాలు, భాగ్యకరమైన పట్నాలు ఉన్నందున అవి తగిన ద్రవ్యాన్నికలిగి ప్రణాళికలను నిర్వహించుకోగల్గినవి," అని మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి కళా వెంకట్రావుగారు నేడు సెక్రటేరియట్‌లో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మద్రాసుకు ఉత్తరాన అభివృద్ధి ప్రణాళికల పరిశోధనగాని, నిర్వహణగాని మందంగా సాగటానికి కారణమేమి అన్న ప్రశ్నకు వెంకట్రావుగారు సైదిగంగా సమాధానం ఇచ్చారు: ఈ సందర్భంలో ప్రభుత్వవిభాగాన్ని వివరిస్తూ మంత్రిగారు ఇలా అన్నారు. దాదాపు 125 మున్సిపాలిటీల పెద్ద పంచాయితీల మురుగుకాల్వల ప్రణాళికలూ ప్రభుత్వమే నిర్వహించాలంటే చిరకాలం పడుతుంది. అందువల్ల ప్రయివేటు ఏజెన్సీలు పూనుకుని పూర్తిచేసినట్లయితే, మురుగు కాల్వల నిమిత్తం వేసేపన్నును నిర్మించినవారికి తిరలించే విధానాన్ని ఒకదాన్ని ఆలోచిస్తున్నాము. విదేశాలలో ఈ విధంగా జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఆ పద్ధతి ఆచరణ సాధ్యమైతే అమలుచేస్తాము. లేకపోతే ఆ పద్ధతికి పూనుకోము:"

నీటి సరఫరా మురుగునీటి కాల్వలను గూర్చి ప్రభుత్వం తయారు చేసిన ప్రకటన ఈ విధంగా ఉంది:-"రాష్ట్రములో ఉన్న 98 మున్సిపాలిటీలలో యూజైయూడింటిలో ప్రాజెక్టడ్ వాటర్ సప్లయి పని చేస్తోంది. అయితే జనాభా పెరిగి పోతున్నందున వాటిని వృద్ధి చెయ్యవలసి ఉంది. 17 మున్సిపల్ నగరాల్లో నగర అభివృద్ధి ప్రణాళికలు అమలులో ఉన్నవి. అందులో ముఖ్యమైనవి విశాఖపట్టణం, విజయవాడ, కాకినాడ, కర్నూలు, ఈరోడ్ కోయంబత్తూర్, తూత్తుకుడి, తిరుచిరాపల్లి, తిరుపూర్, కొత్త ప్రణాళికలు అమలులో ఉన్నవి. లేక పూర్తి అయిన పట్నాలు కోడికోడ్, కొచ్చిను, గుంటూరు, హిందూపురం, సేలం, గుంతకల్లు, కర్నూలు, పాలయంకోట మున్సిపాలిటీలు కాక నీటి సరఫరా నిర్వహణలో ఉన్న ప్రణాళికలుగల పట్టాలు వాల్పారై, వాయిల్పాడు, అరంటంని, శివగంగ మానపరై, ధర్మపురం, తోడసరం, పెరంబూరై కానిటోరియం, కరమడై, కాయలపట్నం మిగతా గ్రామాలకు గ్రామీణ నీటి సరఫరా ప్రణాళిక అమలులో ఉంది.

18 మున్సిపాలిటీలలో మురుగు నీటి కాల్వల ఏర్పాటు ఉందిగాని అది పూర్తి అవడానికిలేదు. ఇందులో మూడు భూగర్భ ప్రణాళికలు పది మున్సిపాలిటీలోను, మున్సిపాలిటీ లేనిచోట మరోకచోట మురుగునీటి కాల్వల నిర్వహణలో ఉన్నవి. వాటి పేర్లు విశాఖపట్టం (కొంతి), మధుర (వరదనీటికి) కోయంబత్తూరు శ్రీరంగం, తియచునాపల్లి (కొంతి) విమల్ నగర్ (పరిమితిగల్లి) నాగపట్టణం, తిరుపతి (అరవభాగం) చిత్తూరు (కొంతి), సేలం (7 వ భాగం)

ప్రణాళికలకు పరికరాలు సంపాదించడం కష్టంగావుంది. కొంతి దేశంలో తయారైనా విదేశాలనుంచి యంత్రపరికాలు కొంచెమించు పూర్తిగా రావాలి. ఆచిక్కు వుంది. విదేశాల్లో అత్యుత్తమ పరికరాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇనుము- ఉక్కు వాళ్ళజవసరాలకే నిల్వ చేసుకుంటున్నందున మనకు దిగుమతులు కష్టమౌతున్నాయి.

ప: మొత్తంమీద ఆంధ్ర దేశంలో అభివృద్ధి అంతిగా లేకపోవడం చూసి "మదరాసుకు ఉత్తరాన వున్న దేశం ప్రభుత్వదృష్టికి కనిపించదు" అని ఒక చమత్కారి అన్నమాట సత్యమేనని మీరు అంగీకరిస్తారా?

స: అది చమత్కారమంటే నేను అంగీకరించను. అది పిచ్చివాళ్లు అనే మాట. అది సరియైన మాటకాదు.

ప,- ఉత్తరప్రాంత ప్రదేశ ప్రజాభిప్రాయమంతా అదే అయితే దేశమంతా పిచ్చిదని మీ అభిప్రాయం?

2-వ పేజీ చూడుడు

హైద్రాబాద్‌లో తిరిగి 2 బొన్సుల బియ్యం రేషన్

హైదరాబాద్, నవంబరు 14: ఇటీవల హైదరాబాదు, సికిందరాబాదుల్లో అమలుకు పెట్టిన బియ్యం రేషను కోతను (వారానికి 14 బొన్సులనుంచి 8 బొన్సులకు) రద్దుచేసి, పైవారంనుంచి పూర్వం వలెనే రోజుకు 2 బొన్సులబియ్యం రేషన్ ఇస్తారని ఆహారశాఖ ప్రతినిధి ఇవాళ ప్రకటించాడు.

మధ్యప్రాచ్యరక్షణపట్ల ఈజిప్టు వైఖరి: సాదీఅరేబియాతోడ్పాటు

పారిస్, నవంబరు 14: మధ్యప్రాచ్య రక్షణపట్ల ఈజిప్టు అవలంబించిన వైఖరిని బలపరచడానికి నిశ్చయించినట్లు అధికారరీత్యా తెలియవచ్చినది ఇంతవరకు సాదీ అరేబియా ఒక్కటేలని ఈజిప్షియన్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థా నిర్మాణానికి పశ్చిమరాజ్యాలు చేసిన ప్రతిపాదనలను ఈజిప్టు లోగడ నిరాకరించినది.

సమితిలోని ఈజిప్షియన్ ప్రతినిధి వర్గ సభ్యుడు డాక్టర్ మహ్మూద్ ఆజ్మీబే ఈ సందర్భంలో ఇంకా ఇలా చెప్పారు:- "ఈజిప్టు కోరిక లన్నిటిని బ్రిటన్ అంగీకరించ వంతివరకు మధ్యప్రాచ్య రక్షణ విషయాన్ని తాను పరిశీలించడం కూడా సాధ్యంకావని తెలియపరుస్తూ సాదీ అరేబియా ఈజిప్టుకు ఒక లేఖ పంపినది. బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, టర్కీ దేశాలు సంయుక్తంగా చేసిన ప్రకటన కూలంకషంగా పరిశీలించడానికి ఇతర అరబ్ రాజ్యాలకు కొంత వ్యవధి అవసరం. బ్రిటన్‌తో తిగాదా విషయంలో ఈజిప్టు వాదనను బలపరుస్తున్నట్లు తెలియజేశారు. ఇరాక్, యెమెన్, ఇరాక్ దేశాలు కూడా నూచించినవి.

"సమితి జనరల్ అసెంబ్లీలో మొరాక్కో సమస్య పై చర్చను మరికొంత కాలంవరకు వాయిదా వేయమని ఈజిప్టు నిన్న కోరినది. ఈ విషయమై ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్‌షూమాన్ ఇటీవల చేసిన ప్రకటన పరిశీలించడానికి మాకు మరి కొంత వ్యవధి కావాలి"

బాగ్దాద్‌లో సమ్మె

బాగ్దాద్, నవంబరు 14: ఈజిప్టు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటంపట్ల సానుభూతి ప్రదర్శించే నిమిత్తమై బాగ్దాద్‌లో నేడు సమ్మె జరిగినది. దుకాణాలన్ని మూసివేయబడినవి. స్వాతంత్ర్య సమరంలో అసువులు కోల్పోయిన ఈజిప్షియన్‌ల ఆత్మశాంతికై మసీదులలో ప్రార్థనలు జరిగినవి.

బొంబాయి, నవంబర్ 14: భారతదేశంలో పెన్సిలిన్ ఉత్పత్తిచేసేకృషి సాగుతున్నదని కలరా ప్రవీణుల సంఘానికి చెందిన మేజర్ జనరల్ సోఖేజనీవానుండి తిరిగివచ్చిన తిరువాంకూరు. పి. ఐ. వారితో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ పథకాన్ని ఆవరణలో పెట్టే విషయమై భారత ప్రభుత్వం వారు, ప్రపంచ ఆరోగ్యసంస్థ విదేశీయ ప్రతినిధులతో సలహా కోరారని, త్వరలో వీరు మనదేశం వస్తారని సోఖేగారన్నారు. భారతదేశంలో పెన్సిలిన్ ఉత్పత్తి ప్రారంభంకావడానికి కొన్ని సంవత్సరాలు పట్టుతుందన్నారు.

రాజేంద్రప్రసాద్ ఒరిస్సా పర్యటన

కటక్, నవంబరు 15: భారతప్రభుత్వాధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాదు గారు నేడు మధ్యాహ్నము 12 గం॥కు ఢిల్లీనుండి విమానము మీద ఒరిస్సా రాష్ట్రంలో 5 దినములు పర్యటన చేయు నిమిత్తమై భువనేశ్వరమునకు వచ్చిరి. ఇండియా ప్రభుత్వ పారిశ్రామిక శాఖామంత్రిహరికృష్ణ మెహతాబ్ గారుకూడా వీరి వెంట విచ్చేసిరి ఒరిస్సా గవర్నరైన అసఫాలీగారు రాజేంద్రప్రసాదుగారికి పూలమాలవేసి స్వాగతమిచ్చిరి. ఒరిస్సా ప్రధాని నవకృష్ణ చౌదరీగారుకూడా పూలమాల వేసిరి. ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. జగన్నాథదాసుగారు యితర న్యాయమూర్తులు అచటికి వచ్చిరి. వీరిని రాజేంద్ర ప్రసాదుగారికి ఒరిస్సా గవర్నరు ఎరుకపరచెను. మిలిటరీ పోలీసులు భారత ప్రభుత్వాధ్యక్షునకు ఆయుధపాణులై జోహార్లు చేశారు.

ఆంధ్ర జిల్లాలలో భూదాన యజ్ఞం

తుని, నవంబరు 12: ఆచార్య వినోబాభావే సలహా ననుసరించి స్వామి సీతారాం ఆంధ్రలో భూదాన యజ్ఞం ఆరంభిస్తున్నారు. ఈ క్రతువు యీ 15 న నామవరం గాంధీపార్కు మైదానంలో జరుగనున్న సభతో ప్రారంభమౌతున్నది. వాటి కార్యక్రమంలో గెడ్డం సన్యాసిరావు, సన కోరామారావు గార్లు పాల్గొంటున్నారు.

ఆంధ్రాఘంటు అభ్యర్థి

కంకిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆంధ్రా ఘంటు' తరపున చలపాని నాగేశ్వరరావు చౌదరిగారు పోటీ చేయబోతున్నారు.

గూడూరు, నవంబరు 13: స్వతంత్ర అభ్యర్థిగా దక్షిణ నెల్లూరు పార్లమెంటుస్థానానికిఇసకారామయ్యనాయుడు గారు జిల్లా కలెక్టరుగారికి నేడు తమ నామినేషన్ దాఖలుచేశారు. ఈ జిల్లా వీరి నామినేషనే ప్రథమంగా దాఖలైంది.



పనరు • నమ్మకము • విలువ

క్లేస్ క్రూడాయిల్ ఇంజన్లు వాటి మిక వ్యయమువల్లను అమోఘమైన నమ్మకం వల్లను ప్రపంచమంతటా వ్యవసాయదారుల పరిశ్రమలను, వాడి బడుచున్నవి. గొప్ప పనితనము, పరికరములను తొడుగడిజైను సౌలభ్యత, దృఢమైన నిర్మాణము, ఇబ్బంది లేకుండ పనిచేయుట, మూలముగా క్లేస్ క్రూడాయిల్ ఇంజన్లు కొనుటకు ఖరీదు, వాడుటకు ఖర్చులు అతి తక్కువగా నుండును. ఇవి వాడువారికి చిరకాలం, ఎడతెగకుండ మామూలు మెయింటెనెన్సు. మరమ్మతులతో అవసరములేని సర్వీసు లభించును.



"D" టైపు 9.5 హెచ్.పి. 600 R. P. M. అమ్మకములు తర్వాతసర్వీసు
"E" టైపు 12/14 హెచ్.పి. 650/750 RPM
రెడీస్టాకులో నుండి దొరకును.

JAYEMS ENGINEERING CO.

MADRAS, BANGALORE, COIMBATORE, SECUNDERABAD, VIJAYAWADA.

Sunbeam UPJ

వెన్నెలకంటి రాఘవయ్యగారు

మద్రాసు, నవంబరు 15: వెన్నెలకంటి రాఘవయ్యగారు పార్లమెంటుకు వెళ్లారు దక్షిణ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా నిలబడటానికి తమ సమ్మతిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు తెలియజేశారు. ఆస్థానానికి వారి పేరు నిస్తారని తెలుస్తుంది.

ప్రకటన

గ్రామీణ ఆదాయ పేకరణ ఫిక్సెడు డిపాజిట్లు

వ్యక్తులనుండి ఒక సంవత్సరము వాయిదామీద స్థిర డిపాజిట్లు ఒకవంద, అంతకు పైబడిన మొత్తములు మాత్రమే, 31—12—1951 తేదీ వరకు అంగీకరింపబడును.

వడ్డీ రేటు సంవత్సరమునకు నూటికి రు. 3/-లు.

బిక్కని వెంకటరత్నం,
ప్రెసిడెంటు,
రామచంద్రపురము కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకు లిమిటెడ్,
10-11-1951. రామచంద్రపురం.

కావలెను

విశాఖపట్టణము కింగ్ జార్జి ఆసుపత్రికి ఒక హాస్పిటల్ సోషల్ వర్కరు (స్త్రీ) కావలెను. జీతము నెలకు రు.80-5-150. మిగిలిన వివరములకు 16—10—50 తేది భోర్డు సెంట్ జార్జి గెజెట్ పార్టు II నెం. 41 రు. 1433-వ పేజీ చూడండి.

డాక్టరు ఎస్. ఎన్. గంటాయెట్.
ఎం బి బి ఎస్. DO (Oxon)
సూపరింటెండెంటు,
కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం

ది అవెరి కంపెనీ లిమిటెడ్.
ఒక బ్రాంచి ఆఫీసు
ఇపుడు
38 కన్నావారితోట, గుంటూరు
నందు తెరవబడింది.
ఎటువంటి రకము తూకపు మెషిన్లైనను(Weighing Machines) మరమ్మతులు చేసి మంచిస్థితిలో పెట్టబడును.
క్రొత్త మెషినులు స్టాకులో వున్నవి.

వేలంఅమ్మకము

మద్రాసు గవర్నమెంటు ఫిషరీస్ డిపార్టుమెంటుకు చెందిన, ఇపుడు టవుర్ ఫిషరిస్ ఎక్స్‌పెరిమెంటల్ స్టేషన్‌లోవున్న 4 టన్నుల కెపాసిటి గల ఒక ఐస్ ప్లాంటు టవుర్‌లో పై ఆవరణయందు 1-12-51 హా. 8 గం.లకు, మలబార్‌లోని అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ గారిచే బహిరంగ వేలంలో అమ్మబడును. వేలం చేయబడు ఐస్ ప్లాంటు వివరములు మద్రాసు రాయపేటలోని ఫిషరీస్ డైరెక్టరు ఆఫీసులో గాని కోజికోడె, మలబార్, ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరు ఆఫీసులో గాని తెలిసికొనవచ్చును. మద్రాసు ఫిషరీస్ డైరెక్టరుగారి భాయమునకు లోబడి అమ్మకము జరుగును. గెలుపొందిన పాటదారు, అమ్మకము తరువాత వెంటనే అమ్మకం మొత్తములో 25% డిపాజిట్టుకట్టి భాయపు ఉత్తరువులు అందిన 15రోజులలోగా మిగిలినసొమ్ము చెల్లించవలెను. లేనియెడల, డిపాజిట్టు మొత్తము గవర్నమెంటుకు భుక్తపరచుకొనబడి, పునర్విక్రయమునకు ఉత్తరువు చేయబడును. అట్టి అమ్మకంవల్ల నష్టంవచ్చినయెడల సదరు నష్టమును లోగడ గెలుపొందిన పాటదారు భర్తీచేయవలెను. గెలుపొందిన పాటదారు మామూలురేటు ప్రకారము అమ్మకంపన్నుకూడ చెల్లించవలెను.

అన్ని పాటలను గాని ఏ పాటనైనా గాని ఎట్టి కారణములను తెలుపకయే నిరాకరించుటకు దిగువ సంతకము దారునకు హక్కుకలదు.

కే. ఎస్. అనంతరామన్,
డైరెక్టర్ ఆఫ్ ఫిషరిస్, మద్రాసు.

AIL
ఎయిర్ వేస్ ఇండియా
•
విమాన ప్రయాణమునకు మిత్రము
•

గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక బ॥ తదియ

1951 సం॥ నవంబరు 16 శుక్రవారం

పు॥ తదియ రా 2-19 న్యు రా 2-37 వర్జ్యం ఉ 6-15 ల 8-1 శు.

బ॥ చవితి నవంబరు 17 శనివారం

పు॥ చవితి తె 4-44 ఆరు తె 5-29 వర్జ్యం ప 12-2 ల 1-50, శు.

ఆంధ్రపత్రిక
ఒరులేయని యువరించిన వరము.
యుపియము తన మనంబున కగు దా వారునకు వసిపేయుకునికి వరాయణము వరమదర్శనపతముం కెంపి (మహాధారవము)
ఖర సం॥ కార్తిక బ॥ తదియ
శుక్రవారం

వడ్డీరేటు పెరుగుదల: దేశ ఆర్థిక స్థితి

భారత దేశ ఆర్థికస్థితి, ప్రభుత్వ ద్రవ్య విధానం అన్ని విధాలా తృప్తికరంగా వున్నవని కేంద్ర ఖజానామంత్రి శ్రీ దేశముఖ్‌గారు వెల్లడించినవదిరోజులైనా కాలేదు. క్రిందటి మంగళవారం బొంబాయిలో మాట్లాడుతూ 1950 జూన్‌నుంచి ధరల ప్రమాణం క్రమంగా తగ్గుతూవచ్చిందని దేశముఖ్‌గారు ప్రకటించారు. ద్రవ్యోల్బణంవల్ల ఏర్పడిన విపరీత, అసాధారణ పరిస్థితులను తొలగించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలప్రదమౌతున్నవని లెక్కలు వేసి వీరు నిరూపించారు. ధరల తగ్గుదలతోపాటు పన్ను ఎగవేయబడిన గుప్తధనం చాలా క్రిందటినెల ప్రభుత్వానికి లభించింది. ద్రవ్యోల్బణ ప్రమాదాలను పూర్తిగా తొలగించడానికి ఇది తగినసమయం అని భావించి, ఇంతవరకూ తీసుకుంటున్న చర్యలను తీవ్రతరం చేయడానికి భారతప్రభుత్వం తీర్మానించుకున్నది. తత్ఫలితంగా రిజర్వుబ్యాంకు వడ్డీరేటు మూడురూపాయలనుంచి మూడున్నర రూపాయలకు పెరిగింది.

బ్రిటన్‌లో కన్సర్వేటివ్ పక్షం అధికారంలోకి వచ్చిన పదిరోజుల్లో ద్రవ్యోల్బణమును ఎదుర్కొనడానికి బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ వడ్డీరేటును పదిశిల్లింగులు పెంచడం జరిగింది. బ్రిటిష్ ఖజానా మంత్రి వడ్డీరేటు హెచ్చింపును ప్రకటించినవారం రోజులలోపునే భారత ప్రభుత్వంకూడా రిజర్వుబ్యాంకు వడ్డీరేటును మూడు రూపాయిల నుంచి మూడున్నరకు పెంచడం బట్టి, ఇప్పటికీ భారత ప్రభుత్వ ద్రవ్య విధానం హెచ్చుగా బ్రిటిష్ ప్రభుత్వ ద్రవ్య విధానంపైనే ఆధారపడి వుందని స్పష్టమౌతున్నది.

నాలుగు సంవత్సరాల క్రితం వరకూ ప్రభుత్వాలు తీసుకుంటున్న ఋణాలకు రెండురూపాయిల నాలుగణాలు, రెండు రూపాయిల ఎనిమిది అణాలు మాత్రమే వడ్డీ ఇస్తూ వచ్చినది. అవిభక్త భారత దేశ ఆఖరు ఖజానా మంత్రిగావున్న బ్రిటిష్ ఉద్యోగి సర్ జెర్మీ రెయిస్మన్ తక్కువ వడ్డీరేటుకు కొత్త ఋణాలుచేసి అంతకు ముందు ఎక్కువ రేటుకు చేసిన ఋణాలను తీర్చివేయడంకూడా జరిగింది. క్రిందటి నాలుగైదు సంవత్సరాలలోనూ పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి. వడ్డీరేటును దాదాపు రూపాయికి పైగా పెంచినప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు రావల దీర్ఘకాలిక ఋణాలకు వెళ్ళారు. సింగపూరులు లభించడం లేదు. ప్రభుత్వ సరవతి ఈ స్థితిలోనుండగా వ్రయిపేటు వ్యాపారస్థులకూ, పారిశ్రామికులకు 586 కోట్ల రూపాయిలు అప్పుగా లభించినవి.

ప్రభుత్వాల, వ్యక్తుల పరవతి స్థితి ఈ విధంగా వుండగా గవర్నమెంటు సెక్యూరిటీల విలువకూడా క్రమంగా తగ్గిపోతున్నది. అనేక రాష్ట్రప్రభుత్వాలు పందవర్ష ప్రణాళికా క్రింద అనులుజరపవలసిన ప్రాజెక్టులకు కావలసిన డబ్బుకోసం సెక్యూరిటీలను విక్రయించినవి. ఈ రాష్ట్ర ప్రభుత్వాలు 27 కోట్ల విలువగల సెక్యూరిటీలను అమ్మజూపుతున్నది. ఇతర షెడ్యూల్డు బ్యాంకులు తాత్కాలిక అవసరాలకు రిజర్వుబ్యాంకునుంచి అప్పుచేయడంకంటే తమవరంగా వున్న సెక్యూరిటీలను అమ్మజూపడం లాభదాయకంగా భావిస్తున్నవి. ఇకముందు అట్టి అవకాశాలు లేకుండా చేయడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది. షెడ్యూలుబ్యాంకులు ప్రభుత్వసెక్యూరిటీలను కుదవబెట్టి రిజర్వుబ్యాంకు నుండి అప్పు తీసుకోవడం లేకపోవడం, పున్నఋణాలు సులభంగా లభించకపోవడం జరుగుతుంది.

స్లాన్సింగ్ కమిషన్ వారి ప్రథమ పంచవర్ష ప్రణాళికకు కావలసిన అప్పుకూడా ప్రభుత్వం ఇదివరకు అనుకున్నంతసులభంగా లభించకపోవచ్చును. ఏమైనా కామన్వెల్తు ఖజానామంత్రుల సమావేశం నిర్ణయాలు వెల్లడియ్యేవరకు రిజర్వుబ్యాంకు ఆగివుండవలసింది.

ఆంధ్రా బి. ఎస్‌సి.(డిగ్రి) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 13: గత అక్టోబరులో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన బి. ఎస్‌సి. (అగ్రికల్చర్) పరీక్షలో దిగువ నెంబర్లవారు వుత్తీర్ణులైనారు.

బి. ఎస్‌సి (అగ్రికల్చర్)
మొదటి పరీక్ష

అగ్రికల్చరు 1 4 9.
బాటనీ 1 2 4 8 టు 10.
జనరల్, పాయిల్ కెమిస్ట్రీ 1 టు 3 7 9 13.
జువాలజీ 6 మాత్రం.
అగ్రికల్చరల్ యింజనీరింగ్ (సివిల్) 1 4 5 7 9.

రెండవ పరీక్ష

అగ్రికల్చరు-ప్లాంట్ బ్రీడ్ (1) 17 20 21.
అగ్రికల్చరల్ బాటనీ 17 18 22 26.
అగ్రికల్చరల్ కెమిస్ట్రీ 18 19 23 టు 27 29 టు 32.
అగ్రికల్చరల్ ఎన్‌టమాలజీ 16 18 21 22 24 27 28.
అగ్రికల్చరల్ యింజనీరింగ్ (మెకానికల్) 16 టు 18 20 22 28.

ఆఖరు పరీక్ష

అగ్రికల్చరు - హార్టికల్చరు 43 మాత్రం.
అగ్రికల్చరు-ఎకనామిక్స్ ఫారం మేనేజ్‌మెంటు 40 మాత్రం.
అగ్రికల్చరు-ఏనిమల్ హజ్బెండ్రీ డైయిరియింగ్ 37 44 45.
బాటనీ (ప్లాంట్ పాథాలజీ) 33 34 41 43 45.
అగ్రికల్చరల్ కెమిస్ట్రీ 33 46.
ఏనిమల్ హైజీన్ 33 టు 36 38 39 41 టు 43.

మద్రాసు విశ్వవిద్యాలయ ఇంజనీరింగు పరీక్షా ఫలితాలు

మద్రాసు విశ్వవిద్యాలయంవారు 1951 సెప్టెంబరు, అక్టోబరులలో జరిపిన ఇంజనీరింగు, ఇంటర్మీడియేటు, బి ఎస్. సి. వర్కింగు పరీక్షా ఫలితాలు 17 తేదీ శనివారంనాడు ప్రచురింపబడును.

డిటెన్యూల విడుదల ప్రభుత్వ పరిశీలన

మద్రాసు, నవంబరు 15: ప్రభుత్వ ఛీఫ్ కార్యదర్శి వేడు విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా 27 మంది నిర్బంధంలో వున్నారని అందులో 7 గురు బ్లాక్ మార్కెటు నేరానికి, 7 గురు ఇటీవల అజ్ఞాతంనుండి బయటకువచ్చిన కమ్యూనిస్టులని అన్నారు. తిప్పించుకొనబోగా శిక్షింపబడి నిర్బంధంలో వుంచినవారు 13 గురున్నారు. వీరిని పెరోలుమీద విడుదలచేయుట గురించి ప్రభుత్వంవారు పరిశీలిస్తారని కూడా వారన్నారు.

ముఖ్య పరిశ్రమలలో 'ప్రావిడెంట్ ఫండ్'

త్వరలో భారత ప్రభుత్వ ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, నవంబరు 14: కొన్ని ముఖ్య పరిశ్రమల్లో యజమానులు తమ సిబ్బంది ప్రావిడెంట్ ఫండు కు తమ వంతు ధనాన్ని తప్పనిసరిగా చెల్లించి తీరవలసిన నిర్దేశిస్తూ భారతప్రభుత్వం త్వరలో ఒక ఆర్డినెన్స్ జారీచేయబోతున్నట్లు నేడు తెలియవచ్చినది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం యజమానులు తమ సిబ్బంది జీతాన్ని, కరువుభత్యాన్ని కలిపి అందులో రూపాయికి అణాచొప్పున ప్రావిడెంట్ ఫండుకు చెల్లించాలని ఆదేశించబడుతుందని కూడా తెలుస్తున్నది.

యజమాని చెల్లించే మొత్తం ఉద్యోగి చెల్లించే మొత్తానికి సమానంగా వుండాలి. ఒకవేళ ఉద్యోగి తన మొత్తం జీతంలో 81/3% (దాదాపు మూడేళ్ళ) సర్వీసు పూర్తి అయినట్లయితే యజమాని కూడా అంతే మొత్తాన్ని చెల్లించవలసి వుంటుంది.

ఇనుము-ఉక్కు, పరిశ్రమ, పత్తి, జనుము, పట్టు-రాయపట్టు పరిశ్రమ, కాగితం, ఇంజనీరింగు, సిమెంటు, సిగరెట్లు పరిశ్రమలకు ఈ ఆర్డినెన్సు వర్తించగలదని తెలుస్తున్నది.

మౌంట్‌బాటన్ దౌత్యం (51)

కాందిశీక పునరావాసం

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 10 నెంబరు 1947 బు; వారం:

ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్న ఎమర్జెన్సీకమిటీ గూడా నేడు ఆఖరుసారిగా సమావేశమైంది. అన్ని సమస్యలు తీరగా మిగిలివున్నక్కడ సమస్యను, ఆ సమస్యగూడా లేకుండా అయిందేమో గాదు. ఈప్రభుత్వం చెక్కుల్లో వుంచింది. అది కాందిశీకులకు పునరావాసాలు కల్పించడాన్ని గూర్చిన సమస్య అన్నిసమస్యల్లోకి కష్టమైంది. దీన్ని పరిష్కరించడానికి రెండు మార్గాలువున్నాయి. (1) కాందిశీకులు కందికి తూర్పుపంజాబులో వసతులు కల్పించడం. (2) లేకపోతే అందులో కొంతమందిని ఇతరరాష్ట్రాలకు పంపి, అచ్చటవారికి వసతులు కల్పించబడేటట్లు చూడటం. తూర్పుపంజాబు ప్రభుత్వానికి రెండోమార్గం నచ్చి అనుసరణీయంగా కన్పించింది ఈ కాందిశీకులు వదలి వచ్చిన నేలలు బంగారం వంటివి గనుక, వీరికి 10 ఎకరాలకు తక్కువకాకుండా ప్రతి కుటుంబానికి భూవసతి కల్పిస్తే బాగుంటుందని ఈ ప్రభుత్వం సూచిస్తున్నది. తూర్పు పంజాబులో ఇట్టి వసతులు యేర్పాటు కాగా, మిగిలిపోయిన కాందిశీకుటుంబాలను ఇతర రాష్ట్రాలకు పంపి అచ్చటవారికి ఇట్టి వసతులు కల్పించబడేటట్లు గూడా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది.

కాని కేంద్రప్రభుత్వానికి ఈ పరిష్కారమార్గం నచ్చలేదు. వారికి పైన పేర్కొన్న మొదటిమార్గం మనస్సుకు నచ్చింది వచ్చడానికి కారణం ఇది. తూర్పు పంజాబునుంచి ముస్లిములు పాకిస్థాన్‌కు తిరిగిపోయారు. పశ్చిమ పంజాబునుంచి ఇండియాకు హిందువులు, సిక్కులు తిరిగివచ్చారుని జమే. కాని ఈ పోయినవారి సంఖ్యకన్న, ఆ వచ్చినవారి సంఖ్య తక్కువ. అదీ కాక ఇండియాలో పాకుబడి నేలపంటా పండితే, ప్రతి ఒక్క కుటుంబానికి వచ్చేవాటా రెండున్నర ఎకరాలు మాత్రమైనా, అంతకంటే అల్పం అని తేలుతుంది. పైగా ఈ కాందిశీకులను ఇండియాలో అన్ని రాష్ట్రాలలోను పర్దపంబల్ల సర్దు మణగిన మతకల్లోలం అక్కడికీ ఇక్కడికీ ప్రాకిపోయే భయం గూడా ఒకటి వుంది. ఇన్ని కారణాలను చూపి, ఇండియా ప్రభుత్వం ఈ కాందిశీకులు అందరికీ తూర్పు పంజాబులోనే వసతులు కల్పించవలసిన, పునరావాససౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గూర్చి పట్టుదల వహించి అందుకు తగినట్లే వ్యవహరిస్తున్నది. ఇట్లా చేయడంలో ఒక్క లెక్కవుంది. ఈ కాందిశీకు లంతా పూర్తిగా అసంతృప్తిని వహించినవారై వున్నారు. మరి అందులోను చాలామంది సిక్కులు. ఇట్టి సంతృప్తి హీనులను ఒక్కచోట చేర్చడంలో కొంత ప్రమాదం వుంది. భారత ప్రభుత్వం ఆ ప్రమాదాన్ని గుర్తించే వుంది.

తూర్పు బెంగాలులో హిందువులఆస్తి లూటీ

కలకత్తా, నవంబరు 14: తూర్పు బెంగాలు బారిసాలుజిల్లా బసరుగ్రామంలో పశ్చిమ బెంగాలు ఆర్థిక శాఖామంత్రి వినయదాస్ గుప్తా మామగారి యింటిని 100 మంది ముస్లిములు దోచారనీ ఇప్పటికీ వార్త వచ్చింది. 'కర్'బేకర్'ను లూంగడీపి, ఇంటి తిలుపులను బద్దలుకొట్టి వీరు దోపిడి చేశారు.

ఈ ముష్కరులు దోపిడికి పూర్వం కొన్ని రోజుల క్రిందటనే ఆ గ్రామానికి వచ్చి స్థానికుల సహాయం పొందారట. ఈ ముష్కరుల వుద్దేశ్యం పోలీసులకు తెలియబరచబడింది. కాని స్థానిక పోలీసులు దోపిడి నివారించడానికి కించిత్తయినా చేయలేదు. ఇంటిని రక్షించడానికి చర్యగైకొనలేదు. దోపిడిజరిగిన చాలాకాలానికి పోలీసులువచ్చి కొంత అయిష్టతతో ఇంటిలో తిష్ఠ వేసివున్నముష్కరులను మరొక యింటికి పంపారట. ఇల్లు యింకా దోపిడిదార్ల ఆక్రమణలో వున్నదని కట్టకడపటివార్త తెలుపుతున్నది.

చైనా భారతదేశాల తరితరాల గాఢ మైత్రి

బొంబాయి, నవంబరు 14: చైనా గణరాజ్యాధ్యక్షుడు మావ్ సే టుంగ్, భారతప్రజలకు ఒక సందేశాన్ని పంపారు. అది ఇచ్చట ప్రారంభించబడిన చైనా ప్రదర్శనంలో ప్రముఖంగా ప్రదర్శించబడింది. ఆ సందేశం ఈ విధంగా వుంది; భారతజాతి చాలా గొప్పది. భారతప్రజలు చాలా మంచివాళ్లు. వేలకొలది ఏండ్లుగా భారతదేశం ముఖ్య, చైనాముఖ్య దివ్యమైన స్నేహసంబంధం దృఢంగా కొలకొని వుంది. ఇప్పుడు ప్రపంచం అంతా శాంతి కావాలంటే, శాంతి కావాలంటున్నది. ఇందుకైన కృషిలో ఈ రెండుదేశాలు చేతులుకలిపితే బాగుంటుందని నా ఆశ. ప్రపంచంలో యుద్ధాన్ని కోరేవారు కొద్దిమంది. మారాప్రాచ్యంలోగాని, నిఖిల ప్రపంచంలోను శాంతికోసం కృషిచేయడానికిగాను.

మద్రాసుకు నీటివసతి

ప్ర:—మద్రాసుకు నీటి వసతికి కృష్ణా పెన్నారు ప్రణాళిక అమలు చేయించడం అవసరంగాదా?

స:-కృష్ణా పెన్నారు ప్రణాళిక ప్రధానంగా మద్రాసుకు నీటికోసం పంకల్పించ బడింది గాదు. మద్రాసుకు నీటికోసం 170 కోట్లు ఖర్చు పెట్టవలడం సబబుగాదు. కృష్ణా పెన్నారు స్కీము మంజూరైతే, డబ్బు లభించి, అమలు అయినప్పుడు మద్రాసుకు ఉపయోగపడవచ్చు. అందువల్ల తక్షణ ప్రయోజనం లేదు. మద్రాసుకు నీరు కావాలి గనుక ఆ ప్రణాళిక త్వరితపరచమనడం సవ్యంగాదు. మేము గ్రామాల్లో ఉంటే ప్రజల అన్నం, నీళ్లు సమస్య గూడా చూడాలి. కార్పొరేషను 8 లక్షల విలువగల ఒక ప్రణాళికను రచించి వాల్లు లక్షలు ప్రభుత్వాన్ని అడిగింది. నగరంలో 20 వేల నూతులు ఉన్నాయి. తాత్కాలికంవద్ద కుళాయిలనుంచి పైకొల్వాలోకి నీటినితోడటం, సముద్ర తీరాన 12 నూతులు త్రివ్వించడం, ఊళ్ళో ఉన్న నూతులు బాగుచేయించడం మున్నగు సూచనలను కార్పొరేషనువారు చేశారు. అవి మా ఆలోచనలో ఉన్నవి.

ఆసుపత్రుల వసతులు

ప్రభుత్వ ప్రకటనలో ఇంకా ఈ విధంగా వుంది:—

"ఆస్పత్రుల అభివృద్ధికి 20 ఏళ్ల స్కీము పునః ఆలోచింపబడవలసి ఉన్నది. అయినా ప్రణాళిక వినుసరించి ఏలూరు, మెంగళూరు, ఉదకమండలం, రామనాథపురంజిల్లా ఆస్పత్రులు వరుసన పునర్నిర్మింపబడగలవు. 1954 నాటికి ఏలూరు ఆస్పత్రి నిర్మాణం రు. 27.84ల.తో పూర్తిఅవుతుంది.

అనంతపురం ఆసుపత్రిలో 1949లో 80 నుంచి 100 వరకూ, బళ్ళారి ఆస్పత్రిలో 1950 లో 110 నుంచి 150 వరకును, కాకినాడ ఆసుపత్రిలో 210 నుంచి 260 వరకున్నూ రోగులకు పడకలు వృద్ధి చేయబడినవి. మధుర గుంటూరు ఆస్పత్రులు పూర్తి అయ్యేసరికి ఒక్కొక్క చోట వెయ్యిమంది రోగులకు పడకలు ఏర్పాటు కాగలవు. విశాఖపట్నం ఆస్పత్రిలో 'కేడియం' చికిత్సకు ఏర్పాటు జరిగింది.

ఒక ప్రశ్నకు సమాధానంగా పట్టణాల్లో ఉండే ప్రొఫెసర్లు పల్లెలకు వెళ్లడానికి విముఖంగా ఉన్నారనీ, వారి వైఖరి మార్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు.

గ్రామోద్యోగులు: ఎన్నికలు

మద్రాసు, నవంబరు 15: గ్రామోద్యోగులు ప్రభుత్వోద్యోగులు అయినందున ఉద్యోగానికి రాజీనామా ఇవ్వకుండా ఎన్నికల్లో పాల్గొనుటకు వీలు లేదని అర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు విలేఖరులతో అన్నారు.

సర్కారాదాయాల చటం అమల్లోకి వచ్చిన తరువాత కేవస్థాన ఉద్యోగులకూడా రాజీనామా ఇవ్వకుండా ఎన్నికల్లో పాల్గొనుటకు వీలు లేదని కూడా మంత్రిగారు తెలియజేశారు.

భారత ప్రభుత్వ ఆర్థిక విధానం

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ సమర్థన

బొంబాయి, నవంబరు 13: "ప్రస్తుతప్రపంచ పరిస్థితుల దృష్ట్యా భారతప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానమే సరి అయినది. ఈ విధానం ఫలితంగా మన ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం చాలవరకు క్రమంగా కొనసాగుతున్నదని" ఆర్థిక శాఖామంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఈ రోజున చెప్పారు.

"ప్రస్తుత పరిస్థితులలో ఏ దేశమైనా ఇంతకన్న మంచి చర్యలు తీసుకొనగలిగి ఉండేదికాదని" కూడా ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంలో మహారాష్ట్రంలో పర్యటించి ఆయన ఈ రోజున ఇక్కడికి తిరిగివచ్చారు. మహారాష్ట్ర వాణిజ్య మండలి యాజమాన్యం క్రింద జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ దేశ్‌ముఖ్ పానింగ్ కమిషన్ నివేదికను సంపూర్ణంగా సమర్థించారు. "అన్యవస్థగా ఉన్న మన అభివృద్ధి ప్రణాళికలన్నిటిని ఎట్టి చిక్కులు లేకుండా క్రమబద్ధం చేయడానికి ఈ నివేదిక ఎక్కువగా తోడ్పడుతుంది" అని ఆయన అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న మిశ్రమ ఆర్థిక విధానాన్ని బలపరుస్తూ శ్రీ దేశ్‌ముఖ్ ఇలా చెప్పారు:- "ఇండియా వంటి వెనుకపడిన దేశాల అభివృద్ధి ఇంకా కన్న కఠిన్యంతరిం లేదు. కంట్రోల్సు అమలులో ఉండడం అత్యావసరం. 1948 లో కంట్రోల్సు తొలగించడం వల్లనే మన ఆర్థిక పరిస్థితి చాల వరకు విషమించినది. అప్పటి దర్యప్రవర్తనగా సంభవించిన పరిణామాలవల్ల మనం ఇంకా బాధపడుతూనే ఉన్నాము.

"ఆదాయపు పన్ను విషయంలో క్రిందటి మూడు సంవత్సరాలలో కల్పించిన సౌకర్యాలు పెట్టుబడుల సేకరణకు దోహదమిచ్చినవి. ఇక పరిశ్రమలను జాతిపరం చేసే విషయంలో పెట్టుబడుల సేకరణ దుస్తర మైనప్పుడు పెట్టుబడి దారులకు కొంత ప్రోత్సాహం ఇవ్వక తప్పదు. వ్యక్తి స్వామికి పరిశ్రమలపై ప్రభుత్వానికి కొంత కంట్రోలు ఉండడం కూడా అవసరం. ప్రభుత్వ నిర్వహణలో రాజకీయ పక్షాలవారి జోక్యంలేకుండా చేయవలసి ఉన్నది."

బి. ఎన్. రావు సూచన

(1 వ పేజీ తరువాయి)

సమావేశంలో చెప్పారు.

జనరల్ అసెంబ్లీలో కొలంబియా విధానాన్ని వివరిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"ప్రపంచ యుద్ధనివారణానికి పశ్చిమ రాజ్యాలుచేసే ప్రతిపాదనలను పరిశీలించక బుట్టదాఖలు చేయడం మంచిది కాదు. అట్టి యుద్ధమే సంభవిస్తే ఎక్కువ కష్టనష్టాలకు గురి అయ్యేది చిన్న రాజ్యాలు. అందువల్ల ఈ విషయంలో చిన్న రాజ్యాలు చెప్పేమాటలను పెడచెవి పెటకూడదు. సమితి లక్ష్యాల సాధనకు కృషి చేయగోరుతున్న స్పెయిన్, ఇటలీ దేశాలకు సమితిలో సభ్యత్వ మివ్వడానికి కొలంబియా ఓటు చేసినది."

జెనీవా విదేశాంగ మంత్రి ఇలా చెప్పారు: క్రిందటి యుద్ధకాలంలో యుద్ధంలో గెలుపొందడానికై పశ్చిమరాజ్యాలు రష్యాతో చేతులు కలిపి కృషిచేసినవి. యుద్ధానంతరం శాంతికాలంలో యీ సహకారసంబంధాలు అంతరించడం శోచనీయం."

ఉరుగ్వే ప్రతినిధి ఇలా చెప్పారు:- "సాంఘిక ఆర్థికాభివృద్ధికై స్వాతంత్ర్యాన్నే బలియివ్వడంతగదు. లేశమైనా స్వాతంత్ర్యంలేని సువిశాలమైన దేశాలు ప్రపంచంలో ఉన్నంతకాలం నిరాయుధీకరణ సాధ్యంకాదు."

'శాంతిసాధనకు మార్గం'

పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ యిలా చెప్పారు:- "సాయుధ బలాలను, ఆయుధాలను పరిమితం చెయ్యడమను ద్వారా సుస్థిరశాంతి నెలకొల్పవచ్చును. ఇందుకుగాను కొన్ని ప్రతిపాదనలు జరిగినవి. అయినా వినుకటిఅనుభవం దృష్ట్యా అవి సఫలంకొనగలవనే ఆశాభావం నాకులేదు. ప్రపంచదేశాలకు ఒండొరులపట్ల ఉన్న అనుమానాలు, అవిశ్వాసమే సుస్థిర శాంతి స్థాపనకు ప్రధాన ప్రతిబంధకమని పాకిస్థాన్ భావిస్తున్నది. ఈ అనుమానాలను, అవిశ్వాసాన్ని నిర్మూలించ నంతవరకు నిరాయుధీకరణకు జరిగే ఏప్రతిపాదనలు కొనసాగవు. శాంతి స్థాపన శాంతి రక్షణలే పాకిస్థాన్ ప్రధాన లక్ష్యాలు. ప్రపంచ ప్రజలందరు వాస్తవంగా శాంతినే కాంక్షిస్తున్నారని మా విశ్వాసం. దోపిడి విధానము, సామ్రాజ్యవాద విధానాల స్థానంలో ఆర్థిక సహకారం నెలకొల్పడం కూడా అంతే ప్రధానమైన విషయం.

కొరియాలో అమెరికా జరిపినచర్యలను సోవియెట్ యూనియన్ ఆమోదించక పోవడం దురాక్రమణకు ప్రోత్సాహం ఇవ్వడం వంటిదని పెరాగ్వే ప్రతినిధి విమర్శించారు.

అనంతరం అధ్యక్షుడు జనరల్ అసెంబ్లీ సమావేశానికివాయిదా వేశారు.

మంత్రుల సంచారం

మద్రాసు, నవంబరు 13: ఆరోగ్య మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు 15 తేదీ రాత్రి బయలుదేరి రాజమండ్రి మీదుగ అమలాపురం వడలెరు.

రంగా పార్టీ వారు పోటీచేసే స్థానాలు

గుంటూరు, నవంబర్ 15: ఆంధ్రలో 160 అసెంబ్లీస్థానాలకు, 17 పార్లమెంటు స్థానాలకు తమపార్టీ పోటీ చేయబోతున్నట్లు యస్. జి. రంగా గారు ఆంధ్రపత్రిక విలేఖరికి వెల్లడించారు. గుంటూరు పార్లమెంటు సీటులో రంగాగారి నామినేషన్ కిపు దాఖలు కాబోతున్నది.

జగ్గయ్యపేటకు లోకపార్టీ అభ్యర్థి

విజయవాడ, నవంబరు 15: కృష్ణికార్ లోకపార్టీ అధ్యక్షుడు జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థి అనుమర్లపుడి సూర్యనారాయణ రావుగారు తమ దరఖాస్తు రిటర్నింగ్ ఆఫీసరు ఆర్. శివసుబ్రహ్మణ్యంగారి ఎదుట నేడు దాఖలు చేశారు.

పత్తేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లోస్వతంత్ర అభ్యర్థిగా దండా నాగిరెడ్డిగారు నామినేషన్ దాఖలుచేశారు.

గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కూనికొండవారి మట్టా జెనియల్ గారు స్వతంత్రఅభ్యర్థిగా పోటీచేయనున్నారు.

చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్యవైశ్య యువజన సంఘ పక్షాన కొప్పరావూరి సత్యనారాయణగారు పోటీ చేస్తున్నారు.

కడప పార్లమెంటు నియోజకవర్గంలో న్యాయవాది ఎస్. ఓబులరెడ్డిగారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

ఫౌసాడ్ లైట్స్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా డా॥ పి. కె. ఎం. రాజాగారు యీ 15న నామినేషన్ దాఖలుచేశారు.

నెల్లూరు, నవంబరు 15: స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా నెల్లూరు దక్షిణ పార్లమెంటు స్థానానికి బెజవాడ రామచంద్రారెడ్డిగారు జిల్లాకలెక్టరు సి. ఎం. రామకృష్ణన్‌గారికి నేడు తమ నామినేషన్ పత్రాన్ని దాఖలుచేశారు. రామచంద్రారెడ్డి పూర్వం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులు.

ఆహార కార్యదర్శుల సమావేశం

మద్రాసు, నవంబరు 13: ఆహార కార్యదర్శుల సమావేశం న్యూఢిల్లీలో నవంబరు 22, 23 తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశంలో 1952 సంవత్సరానికి కావలసిన ఆహార అవసరాలు, సేకరణధరలు మొదలగు ఆహార సంబంధ విషయాలను చర్చిస్తారు.

నెల్లూరుకు బియ్యంసప

ఎన్నికల సంరంభం: కాంగ్రెస్ ప్రచారం

తిరువూరు

ఈ నియోజకవర్గంలో ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తిరువూరు ఎన్నికల కమిటీని నిర్ణయించుటకు యీ 6 వ తేదీన బాపూజీ సినిమాహాలులో కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షులైన కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ నియోజకవర్గంలో తిరువూరు తాలూకా, మైలవరం ఫిర్కాల నుండి దాదాపు 200 మంది కార్యకర్తలు వచ్చారు. గాంధీ శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థిగా నిలుస్తున్న చేట బాపయ్యగారు ప్రజాసభకు కాంగ్రెసు అభ్యర్థిగా నిలుస్తున్న శ్రీ మతి రాజ్యం సిన్హా వ. కృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యదర్శికి కలపాల సూర్యప్రకాశరావు, గన్నవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు నూకల రామస్వామి గద్దె రంగయ్యనాయుడు గారిలు గూడా సమావేశానికి వచ్చారు. తిరువూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ముసుకుంట్ల వేంకటప్పయ్యగారు సభికులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు కాకాని వెంకటరత్నం, చేట బాపయ్య, శ్రీ మతి రాజ్యం సిన్హా, గద్దె రంగయ్యనాయుడు ప్రభృతులు ఎన్నికలలో, కాంగ్రెసితర పార్టీల ప్రచార ధోరణిని వివరించి, కాంగ్రెసు వారులు ప్రచారకులు గ్రామ పెత్తందార్లు, యీ ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించుటకు తీవ్రకృషి చేయాలని విజ్ఞప్తి చేస్తు వారి విధులను వివరించారు. తరువాత యీ నియోజకవర్గ ఎన్నికల కమిటీ యేర్పాటు చేయబడింది.

చేనేత కాంగ్రెసువారి కర్తవ్యం

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రగడ కోటయ్యగారి పేరిటను ప్రకటన చేస్తు న్నారు: "రాబోవు ఎన్నికలలో ఏ ఏ అభ్యర్థులను బలపరచవలసి ఉంటుందో తెలుపవలసిందిగా చేనేత పారిశ్రామికులు చేనేత కార్యాలయానికి వ్రాస్తున్నారు. అభ్యర్థుల నామినేషన్లు ముగిసిన తర్వాత చేనేత కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై చేనేత పారిశ్రామికుల కర్తవ్యాన్ని నిర్ణయించగలదు. కనుక అంతివరకూ దొరికే మేరా యివ్వండి" చేచి ఉండగలరు."

ఏలూరులో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయ ప్రారంభం

ఏలూరు, నవంబరు 9: ఈ మధ్యాహ్నం 2-30 గంటలకు ఏలూరు పెద్ద బజారులో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం శ్రీ ఈదర వెంకట్రామయ్యగారిచే జరపబడింది. సభకు స్థానిక అసెంబ్లీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీమాల్పూరు రంగయ్యగారధ్యక్షతవహించారు. పలువురు పురప్రముఖులు హాజరైనారు. శ్రీరంగయ్యగారు ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టులు నీతి బాహ్యమైనవిధంగా, అపకీర్తిప్రచారం చేస్తున్నారనీ, వారి ప్రచారాన్ని కారులందరూ ప్రతిఘటించాలనీ అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయం తథ్యమని, దేశంలో శాంతి సుస్థిరంగా ఉండి అభివృద్ధి పొందాలంటే కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. స్వ. వి.

శ్రీకాకుళంలో ఎన్నికల అధికారులకు శిక్షణ

శ్రీకాకుళం, నవంబరు 12: జిల్లా కలెక్టరు ఎన్. భగవాన్ దాసుగారు మొన్న జిల్లాలోని గజెటెడ్ ఆఫీసర్లందరినీ సమావేశపరచి ఎన్నికల పరమైన విధులను బోధించారు. కలెక్టరు కార్యాలయంలో 508 మంది జనులు పాల్గొన్న సమావేశ ఎన్నికలు జరిగాయి. (స్వ. వి)

శ్రీకాకుళం కాంగ్రెసు వాదుల రాజీనామాలు

శ్రీకాకుళం, నవంబర్ 12: జిల్లా బోర్డు అధ్యక్షులు రొక్కం లక్ష్మీనరసింహంగారి యింటిలో పుల్లెల పితారాయ్యపంతులుగారి అధ్యక్షతను నిన్న ఉదయం కొందరు కాంగ్రెసు వాదులు సమావేశమై నారు. ఈ జిల్లాలో అభ్యర్థుల నిర్ణయం పట్ల అసమ్మతి సూచకంగా తామంతా కాంగ్రెసునుండి రాజీనామాలు చేయ తీర్మానించుకొన్నారు. వీరిలో నరసన్నపేట కాంగ్రెసు అభ్యర్థి దుల్లా నరసింహులు, పాతపట్నం పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి రొక్కం రామమూర్తి గార్లు కూడా వున్నారు. వీరుభయులూ తమ కాంగ్రెసు సభ్యత్వాలను, అభ్యర్థిత్వాలను విరమించుకో నిశ్చయించారు. రాష్ట్ర కాన్సిలుకు, కాంగ్రెసువారికి పట్టివదర పోస్తునుపుపసంహరించుకొన్నారు. బలిజేపల్లి నాగేశ్వరరావుగారు కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేశారు. జిల్లా బోర్డు, జిల్లా కాంగ్రెసుల అధ్యక్షులు రొక్కం లక్ష్మీనరసింహం, పుల్లెల వంకటరమణయ్య, యల్లాపంతుల వంకట రమణమూర్తి, చుట్టి అనంతం గార్లు తమ జిల్లా కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామా యిచ్చారు. మొత్తం 20 మంది తమ రాజీనామాలను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అందచేశారు. బాహుదూరు రామకృష్ణారావుగారు యీ నెల తమ రాజీనామా ప్రదేశ్ కాంగ్రెసుకు అందచేశారు. స్వ. వి.

చంగల్పట్ జిల్లానుండి ప్రజాపార్టీ అభ్యర్థులు

మదరాసు, నవంబరు 16: తమిళనాడు ప్రజాపార్టీ కన్వీనరు శ్రీ ఎస్. వి. ఆదిత్యన్ చంగల్పట్ జిల్లానుండి అసెంబ్లీకి ప్రజాప్రతినిధి సభకు ఈ క్రిందివారిని అభ్యర్థులుగా ఎంచినట్లు ప్రకటించారు.

రాష్ట్ర అసెంబ్లీ: ఎస్. కె. గోవిందరాజులు నాయికర్ (సైదాపేట) ఎం. ఎస్. జ్ఞానప్రకాశం (సైదాపేట రిజర్వు) ఎస్. కేశవరాజులు (శ్రీపెరుంబుదూర్) ఎం. వి. గణపతి నాయకర్ (తిరుపోరూర్) ఆర్. గోవిందరాజులు నాయుడు (పూన్మెరి) వి. గోవిందస్వామి నాయుడు (తిరుపర్తూరు) కె. వినాయగం (చంగల్పట్) వి. జయచంద్రన్ (మధురాంతకం) కె. పొన్నైస్వామి నాయకర్ (ఉత్తిరమేరూర్) ఎస్. దైవశిఖామణి (కంజీవరం).

ప్రజాప్రతినిధి సభకు: చంగల్పట్ శ్రీ ఆర్. లక్ష్మీపతి రెడ్డియార్.

ఎన్నికల్లో పాల్గొనేనిమిత్తం ఇంతవరకు మునుగు ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చారు. వారు శ్రీయం. రామచంద్రారెడ్డి పుత్తూరు డిప్యూటి పంచాయతీ అధ్యక్షుడు. శ్రీ దొరైస్వామి నాయుడు తిరుత్తణి పట్టణ ఎగ్జిక్యూటివు అధికారి, కె. జగదీశ అయ్యార్ (మదరాసు) రాజీనామా ఇచ్చారు. వీరందరు అసెంబ్లీకి పోటీచేస్తారట.

లెజిస్లేటివు కవున్సిల్ ఎన్నికలకు స్థానికసంస్థల నియోజకవర్గ ఎన్నికలలో పాల్గొను పంచాయతీల జాబితాలో ప్రభుత్వంవారు శ్రీకాకుళంజిల్లా ఆమదాలవలస పంచాయతీని చేరుస్తూ ప్రకటించారు.

చీరాలలో ప్రజాపార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

చీరాల, నవంబరు 10: చీరాల నియోజక వర్గపు కిసాన్ మజ్దూరు ప్రజాపార్టీ కార్యాలయమునకు గత రాత్రి 7 గంటలకు ప్రారంభోత్సవం జరిగినది. ఈ సందర్భంలో శ్రీ ముట్టి రంగయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ కూడా జరిగినది.

ఈ నియోజక వర్గంలో ప్రజాపార్టీ అభ్యర్థిగా నియమింప బడిన ప్రగడ కోటయ్యగారిని ఎన్నుకోవాలని ఓటర్లకు ప్రకాశంగారు విజ్ఞప్తి చేశారు. ప్రకాశంగారి సందేశమును సభలో చదివారు. అంతితో సభ సమాప్తి అయినది.

కే. యం. పి. పార్టీ అభ్యర్థులు

మదరాసు నవంబరు 14: ఆంధ్ర కే. యం. పి. పార్టీనాయకుడు శ్రీ టి. ప్రకాశం పంతులుగారు దగువ తెలిపిన వారిని ఆ అసెంబ్లీకి ఆయా నియోజకవర్గాల అభ్యర్థులుగా నిర్ణయించియున్నారు.

అసెంబ్లీ:- నైకలూరు (జ) శ్రీ యం. కాంతియ్యగారు. విశాఖజిల్లా పోలవరం శ్రీ యం వరసింహమూర్తిగారు.

గుడివాడ నియోజకవర్గం నుండి అసెంబ్లీకి యిదివరకు నిర్ణయమైన శ్రీ యం. సత్యనారాయణశాస్త్రి పేరు రద్దు చేశారు.

కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ చెక్కలి

కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీఅధ్యక్షులు యీ 3-వ తేదీ చెక్కలిలో జిల్లా కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యదర్శి జంధ్యాల సుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

చెక్కలి కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థి ప్రకాశచంద్ర శతపథిగారు, గాంధీ ఆశయాలను కాంగ్రెసు నెరవేర్చలేక పోయిందని విమర్శించారు.

పెరవలి

తణుకు నియోజకవర్గంలో పెరవలి ఫిర్కా కేంద్రము, పెరవలి ప్రజాపార్టీ కార్యాలయము, పెన్మత్సా రామభద్రరాజుగారిచే తెరువబడినది. ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారు ప్రజాపార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం చెరుకువాడ నరసింహంగారిఅధ్యక్షతన బహిరంగసభ జరిగింది. విశ్వాపురం అభ్యర్థి గ్రంధి వంకటరెడ్డి జాయుడుగారు సభను ప్రారంభిస్తూ ప్రజాపార్టీ ఆశయాలను వివరించారు. అధ్యక్షుడు నరసింహంగారు కాంగ్రెసు పరిపాలనను నిశితంగా విమర్శించి, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ఓడించాలని అన్నారు. ఫిర్కా ఓటర్లంతా ప్రజాపార్టీకే ఓటివ్వాలని పెన్మత్సా రామభద్రరాజుగారు విజ్ఞప్తిచేశారు. రాత్రి కొడవటిగంటి కుటుంబరావుగారు 'రైతు బిడ్డ' బుర్రకథ చెప్పారు.

పుత్తూరు

రాష్ట్ర శాసనసభ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థి కొత్వేటి నగరం రాజా ఈ తాలూకా వివిధ గ్రామాలలో పర్యటించి తమను ఎన్నుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రలో కృపలాని పర్యటన

అఖిల భారత కే. యం. పి. పార్టీ నాయకుడు శ్రీ జె. బి. కృపాలనిగారు ఢిల్లీనుండివచ్చి నవంబరు 19 వ తేదీ విజయవాడ 20 గుంటూరు, 21 కాకినాడ, 22 శ్రీ కాకుళం, 23 విశాఖ, 24 మదరాసు, 25 అనంతపురాలందు పర్యటించి 26 వ తేదీని దక్షిణాదికి వెళ్లారు.

కృపాలనీకి విజయవాడ పురపాలకసంఘ సన్మానం

విజయవాడ, నవంబరు 14: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ నాయకుడు ఆచార్య కృపాలనీగారు యిక్కడకు వచ్చే సందర్భంలో యీ 19 వ విజయవాడ పురపాలక సంఘంవారు వారికి పౌర సన్మానం ఏర్పాటు చేస్తున్నారు. (స్వ. వి.)

వచ్చేనెల గుంటూరుకు కిద్వాయ్ రాక

గుంటూరు, నవంబరు 8: రఫీ అహమద్ కిద్వాయ్ డిసెంబరు నెల చివరి వారములో కాంగ్రెసు ఎన్నికలప్రచారము నిమిత్తయిచటికి వస్తారని తెలుస్తున్నది.

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గమునకు కాంగ్రెసు అభ్యర్థిగా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డువారిచే ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యుడు జహాబ్ పేకు గాలీబుగారి ఆహ్వానమునపై కిద్వాయిగారు వచ్చుటకు అంగీకరించారని జహాబ్ గాలీబుగారు ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు.

ప్రకాశంగారి నామినేషన్ దాఖలు

మద్రాసు, నవంబర్ 15: శ్రీ టి. ప్రకాశం పంతులుగారు నేటి ఉదయం మద్రాసు శాసనసభకు హార్బర్ నియోజక స్థానమునుంచి అభ్యర్థిగా తమ నామినేషను దాఖలు చేశారు. దీనికి సి. వి. రాజగోపాలాచారి (స్వతంత్ర) గారు నిన్న నామినేషన్ దాఖలు చేశారు.

ఆంధ్రలో సోషలిస్టు పార్టీ ప్రచారం

విజయనగరం

సోషలిస్టుపార్టీ ప్రముఖులు కె. జి. శివస్వామి యీ నెల 1 వ తేదీన యిచట పార్టీ అధ్యర్థుల సభ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ దేశంలో కరువు కాటకాలను ఎగుమతి అయి న వస్తువులనే ప్రజలు ఎన్నుకోవాలని అలా చేయనియెడల మరో ఎన్నికలవాటికి దేశంలో ప్రజాస్వామ్యమే మిగలదని ప్రమాదం యేర్పడుతుందని హెచ్చరించారు. సభకు రాష్ట్రపార్టీ కార్యదర్శి కె. యస్. తిలక్ అధ్యక్షత వహించారు.

శివస్వామిగారు తమ ఉపన్యాసంలో, రాష్ట్రప్రభుత్వ ధాన్యసేకరణ విధానాన్ని, నిశితంగా విమర్శించారు. ఆహార దినుసులపై అమ్మకంపన్ను విధించడం తగదన్నారు. ఆంధ్ర రాష్ట్రం విమర్శం ప్రస్తావిస్తు మద్రాసు భవిష్యత్తును మద్యనిషేధ పథకానికి బలి రాష్ట్రమే త్యాగం చేయాలన్నారు. మద్రాసును ఆంధ్రులగాని, తమిళులుగాని తీసుకోడానికి అంగీకరింపజాలమని చెప్పారు.

తొండలదిన్నె (కడప)

సోషలిస్టుపార్టీ అధ్యర్థుల తొండలదిన్నె గ్రామంలో యీ 6 వ తేదీన కామ్రేడ్ లక్ష్మీరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా సోషలిస్టు కార్యకర్త వి. యస్. అచార్యగారు సోషలిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికను వివరించారు. కమ్యూనిస్టు ఎన్నికల ప్రణాళికలో జాతీయ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తామని, బ్రిటిష్ పెట్టుబడులను మాత్రం చేస్తామని ఉన్నందుకు విమర్శించారు.

గతంలో ఒకసారి సోషలిస్టు పార్టీలో కలసి, దాన్ని విచ్ఛిన్నంచేశారు గనుక యిప్పుడు కమ్యూనిస్టుల విశ్వసనీయతనాదాన్ని సోషలిస్టులు నమ్మజాలకున్నారని అన్నారు.

చెలవలి

ఈ గ్రామంలో సోషలిస్టుపార్టీ అభ్యర్థుల ఈ 6-వ తేదీన బహిరంగ సభ జరిగింది. జిల్లా సోషలిస్టు కార్యకర్త వి. యస్. అచార్యగారు కాంగ్రెసు ప్రభుత్వం గతంలో ప్రజలకు ఏమీ చేయలేదు, ఇకముందు గూడా యేమీ చేయజాలదని విమర్శించారు.

సోషలిస్టు ఎన్నికల ప్రణాళికను వివరిస్తూ, "శాసన సభలకు సంబంధించి అభ్యర్థులు మూడు నెలల గడువులోగా ప్రజాసంక్షేమాన్ని సంపాదించుటలో లేకపోతే, వారిని పదవులనుండి దించే (రీకాల్) హక్కు కల్పిస్తూ రాజ్యాంగ చట్టమును తిరుపార్టీ సవరిస్తుందని చెప్పారు.

వెంకటగిరి ఓటర్ల జాబితా

వెంకటగిరి శాసనసభా నియోజకవర్గమునకు జెండిన నికరమైన ఓటర్ల జాబితాలను అక్టోబరు 30 వ తేదీన మాబ్బూరు నేట డిప్యూటి తహసీల్దారు ప్రకటించారు.

విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ ప్రచారం

విజయవాడ, నవంబరు 13: నిన్న భారతి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌కుమార్ ఘోష్, గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ భారత దేశంలో తిండికరువుబాధ్యతను దేవునిపై వేసేశక్తి, గత రెండేళ్ళలో దైవాతిత అహారసమస్యను ఎలా పరిష్కరించు కొన్నదో గమనించటం మంచిదన్నారు. కాంగ్రెసు నాయకులు కమ్యూనిస్టులు దేవునిపై నమ్మకంలేని వారనిఆక్షేపిస్తూ, దేవునిపై ఇట్టినిందలు వేయటం ఆశ్చర్యకరంగా ఉన్నదన్నారు. స్వ. వి.

తణుకు తాలూకా

తణుకు, వేలువెమ్మ తూర్పు విప్పర్రు పెనుగొండ కొవ్వరం పెనుమంట్ర మారేరు, ఆలమూరు, వేల్పూరు అత్తిలి గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచార సభలు జరగాయి. శ్రీ కోటిపల్లి అప్పన్న శ్రీ వంకా సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, వెలగల వెంకటరెడ్డి, పతివాడ నరసింహమూర్తిగారులు కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళికను వివరించారు. తణుకు, పెనుగొండ, పెనుమంట్ర, అత్తిలి ఫిర్కాలలో కమ్యూనిస్టుపార్టీ ఎల్లక్షనులో పోటీచేస్తుం దని ఆహారోత్పత్తిని పెంచేందుకు పైకిల్ ర్యాలీలు నడపబడినవి. ఆయా స్థలాలలో వారంటులు రద్దుచేసి మరతు లేకుండా కమ్యూనిస్టు ఖైదీలను విడుదలచేయాలనీ తెలంగాణా రైతు కోర్కెలను బలపరుస్తు అటి కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర మహాసభల పై నున్న నిషేధం తొలగించి ఎన్నికల్లో పాల్గొనవలసి వ్యాలని తీర్మానించారు. స్వ. వి.

కొలకలూరు కమ్యూనిస్టు పార్టీ ప్రచారం

కొలకలూరు గ్రామంలో యీ 6వ తేదీన కోగంటి కోటయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం. ఎల్. ఎ. గారు కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని గూర్చి కూటాడారు.

జంపనిమోజక వర్గాల్లో ఓటింగ్

చీఫ్ ఎలెక్టరల్ ఆఫీసరు వివరణ

మదరాసు, నవంబరు 14: చీఫ్ ఎలెక్టరల్ ఆఫీసరు శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ నేడు విలేఖరులతో మాటాడుతు పంటనియోజక వర్గాలలో ఓటర్లకు ఇవ్వబడే రెండు బాలెటు పేపర్లను ఎట్లా వినియోగించాలో వివరించారు.

జంట నియోజకవర్గంలో ఓటరుకు రెండు బాలెటు పేపర్లు ఇస్తారు. ఓటరు ఒకదానిని రిజర్వ్‌డ్ స్థానం అభ్యర్థికీ, ఒకదానిని జనరల్ స్థానం అభ్యర్థికీ ఇవ్వవలసివుంది. ఓటరు తనకు ఇచ్చిన రెండుబాలెటు పేపర్లను ఒక జనరల్ అభ్యర్థి పెట్టెలో వేసిన ఒక బాలెటు పత్రం రద్దుఅవుతుంది బాలెటు పత్రాలు రెంటికీ ఒకేవరసనెంబరు వుంటుంది. ఓటరు రెండుబాలెటు పేపర్లనూ రెండుజనరల్ అభ్యర్థులపెట్టెలో వేసిన రద్దుకావు. అటు చేయుటవలన పనిస్థితి ఓటింగ్ విధానమునకు విఘాతం కలుగుతుంది. కనుక ఓటర్లు ఒకపేపరును రిజర్వుఅభ్యర్థికి, మరొకపత్రమును జనరలు అభ్యర్థి పెట్టెలో వేయాలన్నారు.

కౌన్సిల్ ఓటర్ల జాబితాల ప్రకటన

మదరాసు, నవంబరు 14: లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాల తాలూకా ఓటర్ల జాబితాలు వారంరోజులలో ప్రకటిస్తారని శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ తెలియజేశారు.

నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాల జాబితా నవంబరు 12-వ ప్రకటించారు. ఆక్షేపణలు తెలుపుకొనుటకు జాబితా ప్రకటించిన నాటినుండి 21 రోజులు గడువు ఇస్తారు. మదరాసులో కార్పొరేషన్ కమిషనర్‌కు, జిల్లాలలో తహశీల్దారులకు ఆక్షేపణలు తెల్పుకోవచ్చును.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

విజయవాడ, నవంబర్ 14: లెజిస్లేటివ్ కౌన్సిలుకు అభ్యర్థుల ను నిర్ణయించేందుకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం వారు డిశెంబరు 1 మధ్యాహ్నం 12 గం. మద రాసులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారి యింటిలో సమావేశమౌతున్నారు.

కాంగ్రెసు అభ్యర్థులలో పేదవారికి ఆర్థిక సహాయం కల్పించే విషయంలో నూ ఎన్నికలకు సంబంధించిన యితర అంశాలు విషయంలోను కొన్ని నిర్ణయాలు కూడా చేస్తారు. స్వ. వి.

కృష్ణాజిల్లాలో రైతుకూలీ ప్రజాపార్టీ అభ్యర్థులు

విజయవాడ, నవంబరు 10: కృష్ణాజిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ కార్యవర్గం నేడు సమావేశమై యీ జిల్లాలో దిగువ చేర్కొన్న వారిని పార్టీ అభ్యర్థులుగా నిర్ణయించింది.

జగ్గయ్యపేట—అడుసుమల్లి సూర్యనారాయణ, కంచికచర్ల-పెద్ద వంకటసుబ్బయ్య, తిరువూరు - సూరంపేట వెంకట రాజగోపాల వరసింహారావు, నూజివీడు-అన్నే రామన్నారు పంకటకృష్ణారావు లేక నూనం వంకట్రామయ్య, బందరు-ఆంకెం వంకటపతిగార్లు, మిగతా పార్లమెంటు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎల్. పి. కుటుంబరావు, బలసు విశ్వేశ్వరరావు, కొపరపేని జగన్నాథరావు గార్లతో కమిటీని ఏర్పాటుచేసి, వారిని సిఫారసు చేయనున్నారు.

విజయవాడ పార్లమెంటు సీటుకు గోగినేని భారతీదేవిని అభ్యర్థిగా నిర్ణయించారు.

రాష్ట్ర పార్టీకి యిచ్చే రు.500/- గాక, ఒక్కొక్క అభ్యర్థి వద్దనూ రు. 500/- వసూలు చేసి జిల్లా పార్టీ ఖర్చులు, అభ్యర్థుల తరపున ప్రచారానికి అయ్యే ఖర్చులు భరించ దలచారు.

పర్లాకిమిడి రాజాగారి నామినేషన్ త్రోసివేత

బరంపురం, నవంబరు 14: దక్షిణ గంజాం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి అయిన పర్లాకిమిడి రాజాగారి నామినేషన్‌ను జిల్లాక లెక్టరుగారునిరాకరించారు. ఒరిస్సాలోని పుష్పతియారీ సంస్థకు యీయన డైరెక్టరుగా వుండటం యిందుకు కారణమైనట్లు చెప్పబడుతోంది. మహారాజావారు లోగడ ఒరిస్సా రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రి పదవిని నిర్వహించివున్నారు.

జిల్లాకలెక్టరుగారు నేడు శత్రిపురములో దక్షిణ, వుత్తర గంజాం జిల్లాల నియోజకవర్గాలకు వచ్చిన అభ్యర్థిత్వ దరఖాస్తులను పరిశీలించారు. మిగిలిన వాటి నన్నిటినీ స్వీకరించారు.

ఒరిస్సా రాష్ట్ర శాసనసభకు బరంపురం, పర్లాకిమిడి, పర్తిపూరు, మోహన నియోజకవర్గాల అభ్యర్థిత్వ దరఖాస్తులకు బరంపురం సబ్‌కలెక్టరుగారు నేడు పరిశీలించారు. బరంపురం నియోజకవర్గంలో ఇండిపెండెంటు పీపుల్సుపార్టీ అభ్యర్థి ఎ. జి. దంపిశాజీదాసు (షెడ్యూల్డు తెగకుల అభ్యర్థి) గారి విషయంలో తీవ్ర అభ్యంతరం చూపబడింది. మోహనపుడుయగిరి నియోజకవర్గంలో షెడ్యూల్డుజాతుల అభ్యర్థి బాలాజీపట్టమండెలో ముతాసాయకుని హోదాలో ఆయనను ప్రభుత్వంబంటుగా పరిగణించవచ్చునా అనే అంశంపై అభ్యంతరం చూపబడింది. ఈ రెండు నామినేషనులలో వాయిదా వేశారు. మిగిలినవాటి నన్నిటినీ స్వీకరించారు. (స్వ. వి.)

ప్రకటన

రాజమహేంద్రవరం (Rajahmundry) లో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై ప్రకటించుటకు శ్రీదంటు కృష్ణమూర్తి గారి స్థానానే శ్రీ తోత్తగా శ్రీమంచిరాజా దండ్ర శేఖరం గారిని (ఆర్యాపురం) 15-11-51 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ప్రకటన

మంగళగిరి వాస్తవ్యులగు

బాసింపేగ్‌గారి కొమారుడు మోహిద్దీన్ బేగ్‌గారి పేటలో మంగళగిరి, నరసాపురములో యున్న యిల్లు, దుమ్ములపగిరాలు. మా తాయంటు పటుంబపు ఆస్తి అయి వున్నది. మా తండ్రి అయిన మోహిద్దీన్ బేగ్‌గారికి మతిచెడి వున్న అవకాశము దీసుకొని యితరులు అక్రమలాభము పొంద వలయునను దురుద్దేశముతో వారిపిల్లలు పోస్టులు, తాకట్టు, విక్రయములు వగైరాలు పొందవలయు నని ప్రయత్నించుచున్నట్లు తెలియవచ్చుచున్నది. అట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవని యు, మా తాయంటు పటుంబమును బాధింపవని యుందుమూలకముగా తెలియపరచడమయినది.

అబ్దుల్లా బేగు వ్రాలు.

12-11-51- మంగళగిరి.

మీబిడ్డజబ్బుగానుండి అవస్థపడుచున్న యెడల బి. సి పి. డబ్లియు

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, వంక విరేచనములు, నంద్రువచ్చుకాలమునపాధారణముగకలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL

కలకత్తా, బొంబాయి, కాన్పూరు.

ఏజంట్లు: ఎ. దేవాయి గాండర్ & కో., 41, బందరువీధి, మద్రాసు.

'వీరామృతం'

20 రోజులో నవాయి 40 రోజులో నవాయి పేహం. 80 రోజులో నవాయి కుష్ఠు నవిద్యాల మొదవును రోజు రోజుకు గుండ గండకు గుణం గ్యారంటీ. 20 రోజులకు 3 మండంపెట్టా రు 6-0-0 మాత్రం

లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా దక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారుఆ రోజు కా రోజు మృత్యువుకు అనన్నమవు తుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలంమాత్రం దక్కెర కాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, అకలి. తరచుగా దక్కెరతో మూత్రంబయలు వెడలటము, దురద మొదలైనవి. ఈవ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటి పొర ఇతర చిక్కులు సంభవించుచు. వీనస్ ధారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖంనుండి బయటపడ్డారు. దీన్నివాటితే రెండవ లేకమూడవ రోజునుండే, మూత్రంలో దక్కెరతగ్గింది అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకుబాగా శేలికయిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములు గలకరపత్రాలికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం.587, కలకత్తా (A.P.)

స్టాకిస్టులు కావలెను

గనోక్వెల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.



రొప్పు పడిశము ఎడతగని దగ్గులకు పెప్సు నీకు కావలెను

గురుచిగామంగు పెప్సు గళలు రొమ్ము పడిశెము, ఊపిరితిత్తుల జబ్బులను శమన పరచును. పెప్సు చప్పరించినప్పుడు, ఔషధ సంబంధమైన విషనివారకమగు ఆవిరి ఊపిరితో గూడ జబ్బుగలచోటికి చొచ్చుకొని పోవును. అది దగ్గులను పోగొట్టి, గొంతుజబ్బును కుగుర్చును. కఫమును ద్రవపరచును. క్రిములను సంహరించును.

PEPS

విషనివారకమగు గొంతు రొమ్ము విశ్లేషణ గొంతు.రొమ్ము,ఊపిరితిత్తుల జబ్బులకు అమోఘ చికిత్స.

FPY 5

ఏజంట్లు: దాదా అండ్ కొ. పి.టి. మద్రాసు.

ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి. గుంటూరు.

ఉత్సవముల వారము నవంబరు 19 నుండి 24 వరకు

సైన్సు అండ్ ఆర్ట్సు ప్రదర్శనములు వార మంతటా జరుగును.

గురువారము: స్త్రీల రోజు.
శుక్రవారము: ప్రాతివిద్యార్థుల రోజు.
శనివారము: 66-వ వార్షిక వర్ధంతి. సైన్సు అండ్ ఆర్ట్సు ప్రదర్శనములను సందర్శింపలసినదిగా ప్రజలను కోరుచున్నాము.

(సం) టి. ఎస్. పాలస్, ప్రిన్సిపాల్.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 15,

బంగారం-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి ఎర్రరుబొమ్మ పేల్చుటాక్సుతోసహా రు 78.4.0 పెట్టుబంగారు తులం 110.0.0 మూన బంగారు 108.12.0 వీమవెండి తులం 100-కి (రెడి) 188.8.0 వెండి తులం 1-కి 1.14.6.

వేరుశెనగ : (531 పౌ 1-కి ఎక్సుకోపు గిడ్డంగుల పెమీన్ - పేల్చుటాక్సుతో సహా)

	రు 192 0.0
నీనట్సు	రు.181.0.0
నీ. శనగమాన ఎక్సుపెల్లర్ బిలో 3% (500 పౌ.)	రు. 373 0.0
నవంబరు	రు. 373.0.0
డిశంబరు	370.372.0.0
జనవరి	రు. 373.0.0
ఫిబ్రవరి	రు. 375.0.0
పెంకాయ కూపె (37½ పౌనలు గం రత్నా) ఒకటి- ఎ బ్రాండ్ పౌకార్	41.12.9

ఆముదం

500 పౌనలు గం బాదువ ఒకటికి "తిరువత్తూర్"	రు -490
నరసారావుపేట"	రు. 500

ఏండదార

పుగలూర్	రు. 103.14.0
హోస్పేట	రు. 103.4.5
నర్దార్‌నగర్	102.4.5

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి,నవంబరు15: నేటిమధ్యాహ్నం 2.0 గంటలకు బొంబాయి వెండి-బంగారు మార్కెటుధరలు: వెండి (100 తు) రు 185.13.0, బంగారం (తు 1 కి) రు. 108.11.0, సావరిన్ 1 కి రు 77.4.0.

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్)

(నష్టయిందాకు గుర్తు బి వ్యయ్యగారి వెంకటేశం)

హైదరాబాదు, నవంబరు 15, బంగారం తులం15127.8.0 వెండి 100 తు 219.0.0

వల్లా ఒకటి వసుపు 60.80.0.0 పెనలు 56.0.0.57 కందులు 55.59.0.0. మినుములు 62.0.0.64 బంకలు57.58.8.0 ఉలవలు 42.45 కందివప్పు పెద్దది 79.0.0 కందివప్పు చిన్నది 77.78 పెసరవప్పు 78 మినపవప్పు94.95 వేడుశనగవప్పు88.100 ఆముదాలు 97.4.0 వింతవండు 30.55 మిర్చి 110.150 కునుములు 60 61.0.0 ధనియాలు 16 శేర్ల మణుగు 27.30 ఆవాలు 14.0.0 ఉలిగడ్డ 58.66.8.0.

తిరుపతిలో నీటి సరఫరా

కళా వెంకట్రావుగారి హామీ

పురపాలకసంఘ సన్మానం

తిరుపతి, నవంబరు 13: నిరంతరము యాత్రీకులచే నిండివుండే యీ క్షేత్రములో నిర్దిష్టమైన నీటి సరఫరా, ముగుసుపాదుదలలకు అవకాశం కల్పించే విషయం, అందుకు సంబంధించినదస్తావేజుల నన్నిటినీ పరీక్షించి, సంటనే నిర్ణయించగలమని ఆరోగ్య శాఖ మంత్రి కళా వెంకట్రావుగారు నేడు పురపాలక సంఘం సమర్పించిన నివేదికకు సమాధానంగా చెప్పారు. యాత్రికులలో హెచ్చుమంది రైలుమీదకాక, బస్సులలో నే వస్తున్నందున పురపాలక సంఘానికి యాత్రీకుల పన్ను ద్వారా రావలసిన ఆదాయం తరిగిపోతున్నదనీ, ఆ కారణంచేతి బస్సులపై వచ్చేవారికుకూడా యీ పన్ను విధింపు వర్తింపచేసే విధంగా అనుమతి నీయవలసిందనీ పురపాలక సంఘంవారు కోరారు. ఇట్టిది యీ ఒక్క మునిసిపాలిటీకే మాత్రమే సంబంధించినదికాక అన్ని పుణ్యక్షేత్రాలకు అనువర్తించగల విషయం కనుక ప్రభుత్వం తిరుపతి పురపాలక సంఘానికి ఆ విధమైన అనుమతి నీయజాలదని మంత్రిగారు సమాధానం చెప్పారు.

పాకీపనివారల వేతనాలు రు. 11/- మొదలు 15/-వరకు వ్యత్యాసాలతో వున్న కారణంగా ఆ నౌకర్లు అలజడి చేయ బూమకోవచ్చునని, అందరికీ సమాన వేతనాలు యిచ్చేందుకు అనుమతించమని ప్రభుత్వాన్ని లోగడఅర్థించి వున్నారోవారు అందుకు నిరాకరించారని పురపాలక సంఘంవారు వెంకట్రావుగారికి తెలిపారు. పురపాలక సంఘం వద్ద చాలినంత డబ్బువుంటే అందరికూ సమాన వేతనాలు యిచ్చే విషయములో ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం వుండదనీ, అయినా యీ పురపాలక సంఘంవారి కాగితాలను పరిశీలించితిన వుత్తరువులు జారీచేయగలమని మంత్రిగారు సమాధాన మిచ్చారు. మునిసిపల్ చైర్మన్ పి. ఎస్. రామయ్యగారు స్వాగతపత్రం చదివారు. రు. 17½ కోట్ల వ్యయంతో ప్రభుత్వం తిలపెట్టిన పంచవర్ష ప్రణాళికాంశాలను వివరించి, యిట్టివి ఆచరణలోకి రావాలంటే స్థానిక సంస్థలవారు పూనుకొని కాంగ్రెసే అధికారంలో వుండేట్లు చూడాలని హెచ్చరించారు. కె.రంగస్వామి అయ్యంగారు వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

ఆయుర్వేద వైద్య విద్యాభివృద్ధి

కేంద్రసంస్థస్థాపన ఆవశ్యకమని ఆయుర్వేద పట్టభద్రుల తీర్మానం

తెనాలి, నవంబరు 10: ఉత్కృష్ట ఆయుర్వేద విజ్ఞానాన్ని అందించెని, రికగ్నైజ్డ్ ఆయుర్వేదకళాశాలల పట్టభద్రులకందరకూ శాస్త్రశాలా సౌకర్యము, ప్రసూతి వైద్యవిధానాలు ఎరుకపరచేని అయిన కేంద్రసంస్థ ఒకటి నెలకొనటం అవసరమనినిన్న నిక్కడ జరిగిన ప్రథమ ఆంధ్ర రాష్ట్ర రికగ్నైజ్డ్ ఆయుర్వేదకళాశాలల పట్టభద్రులసమావేశంలో తీర్మానించబడింది. సంస్కృత కళాశాలలో డా॥ ఎం. ఆర్. ఆరాధ్యగారి అధ్యక్షతనుజరిగిననిమయ నిర్ణయ సభలో యింకా యీ దిసువ తీర్మానాలు చేశారు. ఆదిలో ఆరోగ్యశాఖామంత్రిగా పని చేసిన కీ॥ శే॥ అచంట లక్ష్మణి లక్ష్మీపతిగారి మృతిపట్ల తమ విచారాన్ని తెలిపుచ్చి, ఆమెభర్త డా॥ అచంట లక్ష్మీపతిగారికి సభవారి సానుభూతి అందచేయ నిశ్చయించారు.

ఆయా రికగ్నైజ్డ్ కళాశాలలలో పట్టభద్రులైన వారి సంఖ్య యిప్పటికి 600 దాకా వున్నది. వీరిలో వంద మందికి ఒక ప్రతినిధి చొప్పున 6 గురికి సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో స్థానాలు వుండాలని సభవారు కోరారు. స్థానిక సంస్థలు, గ్రామపంచాయితీల యాజమాన్యాన వున్న ఆయుర్వేద వైద్యాలయాలలో పనిచేస్తున్న ఆయుర్వేద పట్టభద్రులను, క్రొత్తగా నియమించే పట్టభద్రులను కూడా ఖాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మద్రాసు ప్రభుత్వం గుర్తించిన ఆయుర్వేద కళాశాలల చదివి పట్టభద్రులైన వారిని విశ్వవిద్యాలయం వారిచే కూడా గుర్తింపచేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వంశాభివృద్ధికి కృషి చేసిన గోగి సేని వంకటసుబ్బయ్య, కౌసులపాటి ఆంజనేయశర్మ అగ్నిహోత్రి, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞత తెలియచేశారు.

నూతన అధ్యక్షుడుగా డాక్టర్ ఎం. ఆర్. ఆరాధ్య, ఉపాధ్యక్షులుగా ముక్కామల సంకటశాస్త్రి, పసుమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, కార్యదర్శిగా కౌసులపాటి ఆంజనేయశర్మ, సహాయ కార్యదర్శులుగా వోసులశంకరరావు, ఓలగంటి సుబ్రహ్మణ్యశర్మ, కోశాధికారులుగా రామాచార్యులు, గోగి సేని వంకటసుబ్బయ్యగార్లు ఎన్నికైనారు. (స్వ. వి.)

కెనడాకు చర్చిల్ ప్రయాణ సన్నాహం

లండన్, నవంబర్ 13: ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంప్రదింపులు ముగించిన తరవాత రెండు మూడు రోజులు ఆటవాళలో గడపవలసిందని కెనడా ప్రభుత్వ ఆహ్వానాన్ని ప్రధాని చర్చిల్ అంగీకరించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

డిగ్రీలు స్వీకరించదలచిన వారి దరఖాస్తులకు గడువు

వాల్తేరు, నవంబరు 13: ఆంధ్రవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవం డిసెంబర్ 8 వ తేదిన జరుగును. డిగ్రీలు, డిప్లొమాలు స్వయంగా గాని ప్రతినిధులుగా గాని స్వీకరింపదలచిన విద్యార్థులు, యీనెల 22 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవలెనని, అచ్చువేయబడిన దరఖాస్తు ఫారములు విశ్వవిద్యాలయ కార్యాలయంలో దొరకునని రిజస్ట్రారుగారు తెలుపుకున్నారు.

డి. యస్. డిగ్రి

వాల్తేరు, నవంబరు 13: యల్. విశ్వనాథం యం. యస్. సి గారికి ఆంధ్రవిశ్వ విద్యాలయ సిండికేట్ వారు డి. యస్. సి. డిగ్రి బహూకరించారు.

'జోనల్' పద్ధతిని రద్దు చేయాలి

ప్రభుత్వానికి తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు విజ్ఞప్తి

బందరు నవంబరు 6: తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం, యీ 4 వ తేదీన యిచట, కార్యవర్గ సభ్యులు శ్రీయెర్నేనివెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగినది.3-9-51నుండి 30-9-51 వరకు జమాఖర్చులు ఆమోదించిన పిదప ధాన్యసేకరణ విషయంలో మద్రాసు ప్రభుత్వము వారేర్పాటు చేసినజోనల్ పద్ధతి, రైతులకు చాలా అనర్థదాయకముకా ఉన్నదని మిల్లర్లు బహిరంగ ధాన్యం కొనక పోవడంవల్ల రైతులు చాలా ఆందోళన పడుతున్నారని, కాబట్టి రైతులు యథేచ్ఛగా ధాన్యం అమ్ముకోగల వీలు కల్పిస్తూ సదరు 'జోనల్' పద్ధతిని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు ప్రణాళిక

కేంద్రజలమార్గాల బోర్డువారి సిఫార్సు

మదరాసు, నవంబరు 14: కేంద్ర ప్రభుత్వి జలమార్గాల కంట్రోలుబోర్డువారు మదరాసు ప్రభుత్వం పంపించిన కృష్ణ పెన్నార్ ప్రాజెక్టు ప్రణాళికను తిరిగి రచించాలని కృష్ణానది జలాలు కృష్ణా ప్రాంతీయులకు ముందు ఉపయోగపడేట్టు ప్రణాళికను మార్చాలని కూడా మదరాసు ప్రభుత్వానికి సూచించారని తెలుస్తోంది. ఒక నదిలో ఉన్న నీటిని ఆ నదీలోయలో ఉన్న ప్రజలయొక్క అవసరాలు తీర్చందే వేరే నదీలోయకు ఆ జలాలను తీసుకపోవటం సబబుకాదని యిది అంతర్జాతీయ ధర్మసూత్రానికి విరుద్ధమని ప్రస్తుతం మదరాసు ప్రభుత్వంవారు సమర్పించిన ప్రణాళిక అంతర్జాతీయ సూత్రానికి భంగకరంగా ఉందని అంతర్జాతీయ సూత్రానికి కట్టుబడేట్టుగా కృష్ణాజలాలు కృష్ణాతీరవాసులకే యెక్కువగా ఉపయోగపడేట్టుగా ప్రణాళిక రచించాలని కోరినట్లు తెలుస్తోంది.

తెలుగు భాషాసమితి

సంస్కృతి మహాసభ

మదరాసు, నవంబరు 14: పై మహాసభ కార్యకర్తలిట్లు తెలుపుతున్నారు.

తెలుగు భాషాసమితి విజ్ఞానసర్వస్వ ప్రచురణతోపాటు ఆంధ్రుల సాహిత్య కళాభివృద్ధికి బహుముఖాల తోడ్పడ నిశ్చయించుకొన్నది. సంస్కృతి రంగంలో చైతన్యాన్ని ప్రబోధింపజేయుటకు ఇటీవల ఒక "కల్చరల్ కమిటీ" (సంస్కృతి సమితి) భాషాసమితి అధ్యర్యమున ఏర్పడినది. సాహిత్యానికి, కళలకు సంబంధించిన వివిధ రంగాలలో నూతన జాగృతిని కల్పించుటకు ఈ కమిటీ సడుంకట్టి పనిచేయగలదు.

మన జాతీయ జీవనంలో వివిధశాఖాలలో ప్రతికలు నిర్వర్తించిన ప్రముఖ పాత్రను అవగాహనము చేసికొనుటకై ఈ కమిటీ ఒక మహాసభను మద్రాసులో డిశెంబరు 22, 23 తేదీలలో రాజాజీహాలులో జరుప నిశ్చయించుకొన్నది.

ఈ మహాసభతోపాటు ఒక ప్రదర్శనం కూడ ఏర్పరచబడును. అందులో ప్రాచీన, అర్వాచీన పత్రికల ప్రతులు ప్రాచీన గ్రంథాల మొదటి కూర్పు ముద్రితాలు ప్రతులు, "తెలుగు లిపి, ముద్రణ క్రమము కొపము"ను వివరించే చార్టులు మొదలగునవి ప్రదర్శింపబడును.

యీ మహాసభను విజయవంతంగా జరుపుటలో ఆంధ్ర ప్రజలందరూ తోడ్పడగలరని విశ్వసిస్తున్నాము. ప్రదర్శనార్థములైన వారిని పంపి, సాయపడవలసినదని ప్రార్థిస్తున్నాము.

పార్లమెంటుకు శ్రీ వి. గంగరాజుగారి ఎన్నిక

మదరాసు, నవంబరు 14: పార్లమెంటు ఎన్నికలకు రిటర్నింగు ఆఫీసరైన మదరాసు కాన్సిలు డిప్యుటీ సెక్రటరీ యీవారోజ శ్రీ వి. గంగరాజుగారు మదరాసు రాజ్యాంతర్వుపు పార్లమెంటు సభ్యుడుగా గా॥ శ్రీ కరోనంకట్రావుగారి స్థానే ఎన్నుకోబడ్డారని ప్రకటించారు.

మద్రాసు నగర నీటి సప్లయి స్థితి

మద్రాసు, నవంబరు 14: ఈ పంటి వానలు సరిగా లేనందువల్లనూ, అట్టోబర్‌లో కురవవలసిన వానలూ ముప్పాతిక వంతు కురవనందువల్లనూ, మదరాసు నీటిసప్లయి వనరుల నీరు తగ్గిపోతున్నది. అందువల్ల మద్రాసు కార్పొరేషన్ వారు నవంబర్ 16వ తేదీనుంచి నగరానికి ఇస్తున్న నీటి సప్లయిని తగ్గించనిశ్చయించారు. ప్రస్తుతం రోజుకు 150 లక్షల గాలనసంచి 130 లక్షల గాలన్లకు సప్లయి తగ్గింద బడుతుంది.

ఆ తరవాతి కూడా వానలు లేకపోతే, ఇప్పటినుంచీ డిసెంబర్ 1 వ తేదీ వాటికి అయితం కూడా క్రమక్రమంగా రోజుకు యాభయ్, అరవై లక్షల గాలన్లకు తగ్గించ బడుతుంది. వానలు కురిస్తే, నిలవకి తగినట్లు సప్లయి పెంచబడుతుంది. తిడవకు 15 లక్షల గాలన్ల తగ్గింపు జరుగుతుంది.

ఈ వేళ రెడ్ హిల్స్ చెరువు నీటిమట్టం 29 9 అడుగులు ఉన్నది.

నిన్న మద్రాసు రేవులో పోర్టు ట్రస్టు కింద పనిచేసే కూలీలలో ఒకరిని అధికారులు డిస్మిస్ చేయటంవల్ల మొత్తం 390 మంది పోర్టుట్రస్టు కూలీలు ఈ వేళ సమ్మె చేస్తున్నారు. ప్రస్తుతం కంట్రాక్టు కూలీలచేత పని జరుగుతున్నది.

భార్యహత్యాభియోగం

శ్రీ కాకుళం, నవంబర్ 12: పార్వతీపురం సమీప గ్రామమైన మార్కంపేటపుట్టి గ్రామస్థులు ముప్పిడిపల్లి సోములు అనే 18 ఏండ్ల యువతిని చంపడానికి ఆమె భర్త రాములును పార్వతీపురం పోలీసు యిన్‌స్పెక్టరు ఎం. వి. బలరాం, సర్కిల్ యిన్‌స్పెక్టరు సుబ్బయ్య చౌదరిగార్లు బంధించి నేడు చార్జిషీటు దాఖలు చేశారు.

తనభార్య ప్రవర్తన విషయంలో అనుమానంతిగిలి, ముద్దాయి యీ నేరం చేసినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

ఆంధ్ర రచయితల సమావేశం

మదరాసు, నవంబరు 13: తెనుగు రచయితలు కొందరు నిన్న ఎన్నికకార్యాలయంలో సమావేశమై తెనుగు రచయితలను ఎదుర్కొంటున్న సమస్యలగూర్చి చర్చలు చేశారు. మల్లంపల్లి సోమశేఖరశర్మ, అడివిబాపిరాజు చావలివెంకట హనుమంతరావు, చన్నా ఘంటమ్మ, తుమ్మల వెంకటరామయ్య, కొమవర్తిగంటి కుటుంబరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, ఆరుద్ర, అనిశెట్టి, కృష్ణమూర్తి, పట్టికొండ రంగయ్య, బైరాగి, నార్ల వెంకటేశ్వరరావు మున్నగు వారు సమావేశంలో పాల్గొన్నారు. రచయితల సంఘనియమావళి ముసాయిదాకు సభివారు ఆమోదించిన మీదట ఒక కార్యవర్గం ఎన్నుకోబడింది. సమాకార సంఘ నిర్మాణానికి ఒక ఉపసంఘాన్ని వేశారు. పందిరి మల్లికార్జునరావుగారి అభినందనలతో సభముగిసింది.

గడువుమీరిన వస్త్ర వ్యాపారం

మదరాసు, నవంబరు 13: వస్త్ర సామగ్రుల కంట్రోలుగా శ్రీ పి. యస్. విశ్వనాథయ్యర్ ఐ. సి. యస్. గారు యీకింది ప్రకటన గావిస్తున్నారు.

ఏవస్త్ర వ్యాపారస్థుడు గాని నూలు వ్యాపారస్థుడు గాని టెక్సుటైలు కంట్రోలు ఉత్తరువు 1948 కొజు 2వ (2) క్రింద తమ వద్దగల సరుకు మీద నుండే తేదినుండి 12 మాసాలు మీరిన సరుకును యేమాత్రం విక్రయించడం గాని, కొనడం గాని, ఉంచుకోవడం గాని, చేయరాదు. అట్టి సరుకు ఎవరివద్ద నైనాయంటే అట్టి సరుకుల వివరాలను తమతమ జిల్లా కలెక్టరులకు తెలియజేసి వాటివిూద తిరిగి కొత్త ముద్రలను అంగుకు వెల్లింద వలసిన రుసుమును కట్టి తప్పక వేసుకోవాలి

ఉద్యోగ వార్తలు

మదరాసు, నవంబరు 13 రివిన్యూ బోర్డు ఫసు మెంబరు నవంబరు 17 నుండి పింఛన్ తీసుకొనుటకు ప్రభుత్వంవారు అనుజ్ఞ ఇచ్చారు.

వారిస్థానే శ్రీ వి. యస్. కుద్వా గారిని ఫసు మెంబరుగనూ, వీరిస్థానే హెజ్జాడీగారిని రెండవ సభ్యుడుగ నియమించారు.

డబ్ల్యు. ఆర్. ఎస్. సత్యనారాయణ శెలవునుండి రాగానే హెజ్జాడీగారి స్థానే మూడవ సభ్యుడుగ నియమించబడ్డారు.

శ్రీ వి. యస్. హెజ్జాడీ గారిని నవంబరు 19 నుండి 4 నెలలు శెలవు మంజూరు చేశారు.

శెలవునుండి పిలిపించి శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యగారిని శ్రీ హెజ్జాడీ స్థానే రెండవ సభ్యుడుగ పనిచేయ నియమించబడిన సత్యనారాయణ స్థానే మూడవ సభ్యుడుగ నియమించారు.

డా॥ టి. కె. రామన్ గారిని విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గ నియమించారు.

చొంగ్ కై షేక్‌కు అమెరికా హామీ

తైపే, నవంబరు 13 జపాను పాల్గొంటూ శాంతి సంధిని ఏర్పాటు చేసుకోగలదని అమెరికా చాంగ్ షేక్‌కు హామీ ఇచ్చివున్నట్లు విశ్వనీయులైన వారు తెలుపుతున్నారు.

జపాను ఫార్మోజాతో శాంతి సంధిని చేసుకు నేటట్లు అమెరికా జపానుపూద ఒత్తిడి తీసుకు రాగలదని, ఈసంవత్సరం చివరలో జాన్ ఫాస్టర్ డుల్లెస్ యుందు జపానుకు, అతిర్యాతి ఫార్మోజాకు రానున్నాడని తెలుస్తున్నది.

ఎల్. ఎస్. రాజు కేసు

అధ్యక్షుని ఆదేశాన్ని ఢిల్లీ ఉపసంహరించే సూచన

బెంగుళూరు, నవంబరు 13: సెహూరా సలహాయిచ్చిన మేరకు యల్. యస్. రాజు కేసును విచారణ చేయించడానికి పై రాష్ట్రంనుంచి ఒక సమన్సు వ్యాజ్యమూ త్రిని పిలిపించుటకు పైనూరు ప్రభుత్వంవారొప్పుకొన్నట్లు ముఖ్యమంత్రి కె. సి. రెడ్డిగారు నేటి శాసనసభా సమావేశంలో నల్లడించారు.

వారి సలహా పాటించడమైంది గనుక, ఇక భారత ప్రభుత్వంవారు అధ్యక్షుని ఆదేశాన్ని తప్పకుండా ఉపసంహరించుకుంటారని కూడా ఆయన చెప్పారు.

ఇది గౌరవప్రదమైన రాజీ అనీ, రాజ్యాంగ సంబంధమైన యీ ప్రతిష్టంభన పరిష్కారానికి ఇదే సవ్యమైన మార్గమనీ రెడ్డిగారు విశదం చేశారు.

మద్రాసులో ఆహారకల్తీనేరాలు

మద్రాసు, నవంబరు 8: అక్టోబరు 27 తో అంతమయిన వారంలో ఆహారకల్తీలు చేసిన వారివద్ద జుల్మానాల క్రింది మొత్తం రు. 2,235/- వసూలు అయినాయి. పాలుకల్తీకి చెందిన 47 కేసులు, వెన్నకల్తీకి చెందిన 5 కేసులు నేతికల్తికి చెందిన 8 కేసులు పట్టుకొన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాచ్యవిద్యార్థి పరిషత్కార్యకర్తల సమావేశము ఈ 18వ మ॥ 1 గం.కు వరసరావుపేటలో వేదాంతం రామకృష్ణమాచార్య గారి భవనంలో జరుగుతుంది.

విశాఖపట్టణ సంయుక్త కాంగ్రెసు సంఘ ఎన్నికలు యీ 19 న జరుగనున్నవి.

రేడియో

నవంబరు 17 శనివారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7.15 మద్రాసు (బి) వలె 7.30 మద్రాసు (ఎ) వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె 1.30 మద్రాసు (ఎ) వలె 1.40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 4 వనితావాణి ఎం. పేదకుమారి (బి) మన శరీరము రక్త సరణజైద్యుని ప్రవంగంపాందవులు తు మ్మిద జానపదగేయం రక్తహారి సుభాషితములు పరోపకారి పద్ధతి ప్రవంగం ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ వనిలోకం

సా॥ 5 30 ఎస్. పురుషోత్తమాచారి 5.50 చల్లపల్లి కృష్ణమూర్తి వయోలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6.20 శోరల ఉత్తరాలకి జవాబులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం అబదీ సంపద వందనము ప్రవంగం ఎ. భావయ్య తెర ఉన్నాది విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం నివిమా సంగీతం (బి) నిర్మోషి బాలరాజు. అంధాత్ హనుమాన్ పాటశపజయ్ 7-30 సుకన్య నాటిక రచన వానిలాల సోమయాజులు 7-45 గీతమంజరి (బి) ఎస్. రాజేశ్వరరావు పి. జయవంతీదేవి రి ఎస్ పురుషోత్తమాచారి 8 30 చల్లపల్లి కృష్ణమూర్తి శాస్త్రి వయోలిన్ 9 ఆంగ్లమునవా॥ 9.15 మద్రాసు వలె 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-30 కె. ఆరుదాచరం 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మహిళామండలి ఒకమాట ఒకబాణము పాట కాలవర్తిన సూర్యోదయము ప్రవంగం డి. సుభద్రమ్మ వాద్యసమ్మేళనము కిన్నరాంధ్రి కీర్తన ఆరోగ్య సూత్రములు ప్రవంగం 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (బి) 2 10 (బి) వలె 2-15 అంతక్కుడి రామమూర్తి 2.45 గానమంజరి (బి) 4 (బి) వలె

సా॥ 5-30 డి. కిట్టప్ప గోటువాద్యం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలువాతావరణము 6-20 ఎస్. విజయలక్ష్మి 7 పిలిం సంగీతం (బి) లోజన్, దిగంబరసామియార్, బాదర్, తానసేన్ 7-30 తమిళమున పుస్తక సమీక్ష 7-40 ఎస్. పి. వసంతకోకిలం 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రవంగం ఎస్సికల గురించి 9.30 (బి) వలె 10 పాశ్చాత్య సంగీతం (బి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) దూదామణి ఎం. ఎల్. వసంతకుమారి 7 30 బాలానందం నిర్వహణ న్యాపతి కామేశ్వరి రారందోయ్ పాట అక్కిరాజు కబుర్లు దిమరిపు నాటిక పిలలకే స్వరాజ్యంవస్తే (బి) చిట్టిపాటి కరణ వాణివింక పాట 8 (ఎ) వలె

మ॥ 1 గీతమాలిక (బి) ఆహుతి,సైలామజ్ఞ విజయకుమారి శ్రీ విష్టభగవాన్ దాస్ దిన్ 1.30 ఆంగ్లమున వా॥ 1.40 పిలిం సంగీతం (బి) ప్రవన్న, సావిత్రి. కాలేవాదల్ 1.50 తెలుగున వా॥ 2 పీఠ నిలయ విద్యాసంస్థ 2-15 పిలల కార్యక్రమం తమిళమున 4 పిల్లల కార్యక్రమం ఆంగ్లమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 (ఎ) వలె 6-20 సాయం సంగీతం (బి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పుస్తక సమీక్ష టి వి రంగాచార్యులు 7 45 (ఎ) వలె 9 30 వెంబై వైద్యనాథ భాగవతార్ (బి) 9 45 కె సుందరమ్మ అర్కిస్ట్రా సహా 10 శాస్త్రీయ సంగీతం (బి) 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 తెలుగు హిందీలో వేటి కార్యక్రమ సమీక్ష 7-20 టి. కె పుష్పవనం 7-50 గీత (బి) 8 ఆంగ్లమున వా॥ 8-15 మహాబూబ్ లిక్‌పాటీ 8.30 అంబాదాస్ అపే 8.45 సహదేవసింగ్.

మ॥ 12-30 రికార్డులు 1 పజలిన్ (బి)1.10 సంగీతసుధ (బి) 1.20వయోలిన్ (బి) 1-30 ఆంగ్లమునవా॥1.40 గీతమంజరి (బి) 1.50 తెలుగున వా॥.

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు 6 20 జి లక్ష్మయ్య తర్జా 6-30 అర్కెస్ట్రా సంగీతం 6.45 గ్రామసీమ భక్తిగీతాలు యు. కృష్ణమూర్తి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ భద్రాచల రామదాసు చరిత్ర హరికథ టి. ఎ. సుబ్రహ్మణ్యశాస్త్రి విశేషాలు మార్కెటు దరలు వాతావరణము 8.15 ఆంగ్లమున ప్రవంగం 8.30 ఆర్. జానకీదేవి 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9 30 మహాబూబ్ లిక్‌పాటీ 9.45 మాధవరావు 10.15 ముగింపు

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 15: రేపు సాయంకాలం ఐదున్నర గంటకు పెరీనాలో ఓల్డు బాండ్ స్టాండువద్ద కార్పొరేషన్ బ్యాండు వాద్యసమ్మేళనం ఉంటుంది.

సవరణ

మదరాసు రాష్ట్ర విధాన సభయొక్క ఏలూరు అసెంబ్లీ నిర్వాచన క్షేత్రపు రిటర్నింగు ఆఫీసరు 9-11-1951-వ తేదిని ప్రచురించిన (12-11-51 నేదీ ఆంధ్ర పత్రికలో (ప్రకటింపబడినది) 1-వ నమూనా నోటీసుకు ఈ దిసువ సవరణ చేయబడినది.

బదులు.	చదువు.
మదరాసు విధానసభయొక్క ఏలూరు అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము 21-1-1952-వ తేదిన లేక తేదీముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండుట వలన.	మదరాసు రాష్ట్ర విధానసభయొక్క ఏలూరు అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము 11-2-52-వ తేదిని లేక తేదికి ముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండుట వలన.

స్థలము: ఏలూరు.
తేదీ: 13-11-1951.

(సం) సయ్యద్ మహబూబ్,
రిటర్నింగు ఆఫీసరు.
ఏలూరు అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము.

సవరణ

మదరాసు రాష్ట్ర విధాన సభయొక్క చింతలపూడి అసెంబ్లీ నిర్వాచన క్షేత్రపు రిటర్నింగు ఆఫీసరు 9-11-1951 వ తేదిని ప్రచురపరచిన (13-11-51 తేదిన ఆంధ్రపత్రికలో (ప్రకటింపబడినది) 1-వ నమూనా నోటీసుకు ఈ దిసువ సవరణ చేయబడినది.

బదులు.	చదువు.
మదరాసు విధాన సభయొక్క చింతలపూడి అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము 21-1-1952 వ తేదిన ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండుట వలన.	మదరాసు రాష్ట్ర విధానసభయొక్క చింతలపూడి అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము 11-2-1952-వ తేదిన లేక తేదికి ముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండుట వలన.

స్థలము: ఏలూరు.
తేదీ: 13-11-1951.

(సం) సయ్యద్ మహబూబ్,
రిటర్నింగు ఆఫీసరు,
చింతలపూడి అసెంబ్లీ నిర్వాచన క్షేత్రము.

అతిచౌక-త్వరపడుడు!

మంచివి 11 పుస్తకాలు రూ. 4/-లవి రూ. 2/-లకే పంపబడుచున్నవి. అవి 1. నవ్వించే కథలు (నవ్వించటానికి) 2. బలమును సంపాదించుట